## విలేకరులు కావలెను

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 176 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | సోమవారం 17 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool






# మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు

- స్ఫూర్తి ప్రదాతలకు రామోజీ అవార్డులు
- విభిన్న రంగాల్లో ప్రతిభ చూపిన ఏడుగురికి ప్రదానం
- జ్ఞాపిక, ప్రశంసాపత్రంతోపాటు రూ.10లక్షల చొప్పున నగదు బహుమతి
- ఉపరాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్, తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా ప్రముఖుల హాజరు
- ఏటా అవార్డులు ప్రదానం చేస్తామని రామోజీ గ్రూపు ప్రకటన
- రామోజీ ఇంగ్లీషు-తెలుగు, తెలుగు-తెలుగు నిఘంటువుల ఆవిష్కరణ



హైదరాబాద్, నవంబర్ 16: రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు దివంగత రామోజీ రావు మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలని పలువురు ప్రముఖులు కీర్తించారు. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో 2025 రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు పాల్గొని రామోజీ రావు సమాజానికి చేసిన సేవని గుర్తు తెచ్చుకున్నారు. ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి రామోజీ రావు చేరుకున్న శిఖరాలు అనితర సాధ్యాలని వారంతా ముక్తకంఠంతో అభివర్ణించారు. రామోజీ రావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశ ఉపరాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్, తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, బండి సంజయ్ ఇలా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై రామోజీరావు సాధించిన విజయాల్ని గుర్తు చేసుకున్నారు. పాత్రికేయ రాజర్షి రామోజీరావు అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రశంసించారు. అక్షర శక్తికి సరికొత్త నిర్వచనమిచ్చిన రామోజీరావు స్వయం కృషి, క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, కార్యదీక్షతలే ఆయుధాలుగా అనేక రంగాల్లో విజయాలు సాధించి భవిష్యత్ తరాలకు మార్గదర్శనం చేశారని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో రామోజీ రావు స్థానం శాశ్వతమని, రామోజీరావులా ప్రజా జీవితం పై ముద్రవేసిన వ్యక్తి ఇటీవలి కాలంలో మరొకరు లేరని కొనియాడారు. రామోజీరావు నిబద్ధత కలిగిన వ్యక్తి అని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. రామోజీరావు ఎప్పుడూ అధికారాన్ని కోరుకోలేదని, ఎప్పుడూ తన పత్రికను స్వప్రయోజనాల కోసం వాడుకోలేదని చెప్పుకొచ్చారు. సారా వ్యతిరేక,




వివరాలు 2లో..





# ఐ బొమ్మ, బప్పం.. బంద్

- నిర్వాహకుడు రవితోనే మూసివేయించిన పోలీసులు
- విచారణలో కీలకాంశాలు వెలుగులోకి

ఒకే ఒక్కడు.. వేల సినిమాలు పైరసీ చేశాడు. ఓటీటీ సర్వర్లను హ్యాక్ చేసి పలు భాషల సినిమాలు, వెబ్‌సిరీస్‌లను డౌన్‌లోడ్ చేసి.. ఉచితంగా వీక్షించేలా ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్లను రూపొందించాడు. ఎవరికీ దొరక్కుండా అప్పుడప్పుడూ విదేశాలకు వెళ్లి వస్తూ హైదరాబాద్‌లోనే ఉంటున్నాడు. వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్(వీపీఎన్)తో వేర్వేరు ప్రాంతాల నుంచి వెబ్‌సైట్ నిర్వహిస్తున్నట్లు ఏమార్చాడు. విదేశం నుంచి వస్తూ అనూహ్యంగా పోలీసులకు చిక్కాడు. ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి (40)ని కూకట్‌పల్లిలోని అతడి నివాసంలో శనివారం నగర సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నిందితుడు రవి రూపొందించిన ఐ బొమ్మ, బప్పం పైరసీ సినిమాల వెబ్‌సైట్లను సైబర్‌క్రైమ్ పోలీసులు అతడితోనే డొమైన్ నుంచి తొలగింపజేశారు. నిందితుడిపై ఇప్పటివరకూ 5 కేసులు నమోదయ్యాయి.


వివరాలు 2లో..


## అయ్యప్ప భక్తులకు డాక్టర్ల ముఖ్య సూచన



కేరళ, నవంబర్ 16: స్వామియే శరణం అయ్యప్ప, కార్తీక మాసం మొదలు మకర సంక్రాంతి వరకు ఎక్కువగా వినిపించే శరణు ఘోష. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది అయ్యప్ప స్వామి భక్తులు మాల ధారణ చేసి 41 రోజులు పాటు నియమనిష్ఠలతో స్వామివారిని పూజిస్తారు.


వివరాలు 2లో..


## దిల్లీ పేలుడు ఘటన.. మరో వైద్యురాలు అరెస్ట్




న్యూ దిల్లీ: దేశ రాజధాని దిల్లీ లోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడు ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనతో అప్రమత్తమైన భారత భద్రతా బలగాలు దేశ వ్యతిరేక శక్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. ముఖ్యంగా వైట్ కాలర్ టెర్రరిజం పైనే దృష్టి సారించాయి. జమ్మూ కాశ్మీర్ లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న హర్యానాకు చెందిన వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపు లోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ అనే ఉగ్రసంస్థలతో సంబంధమున్న అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ అనే ముగ్గురు డాక్టర్లును ఇటీవల అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వారిలో ఒకరైన అదీల్ అహ్మద్‌తో ప్రియాంక శర్మకు పరిచయం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆదివారం నాడు జమ్ముకాశ్మీర్ అనంత్ నాగ్ లో ప్రియాంక ఉంటున్న హాస్టల్ పై దాడి


వివరాలు 2లో..


## సామాజిక మాధ్యమాలలో వ్యక్తిత్వ హననం దురదృష్టకరం

- అంబేద్కర్ అత్యున్నత రాజ్యాంగం రూపొందించారని వెల్లడి
- మంగళగిరి ఏపీ హైకోర్టు న్యాయవాదుల కార్యక్రమంలో సీఎం ప్రసంగం
- ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయన్న ముఖ్యమంత్రి



భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఒక సాధారణ వ్యక్తి మన దేశానికి ప్రధానమంత్రి కాగలిగారంటే, అది మన


వివరాలు 2లో..


## విశాఖ ఉక్కును నిలబెట్టడానికి రూ.14 వేల కోట్ల ఆర్థికసాయం

- సీఎం వ్యాఖ్యల్ని కొందరు వక్రీకరిస్తున్నారు
- తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిలబెట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇప్పటికే రూ.14 వేల కోట్ల ఆర్థిక సాయం అందించాయని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. సీఎం చంద్రబాబు కృషితో కేంద్రం భారీ ఆర్థిక సాయాన్ని అందించిందని, దేశంలో ఏ ప్రభుత్వరంగ సంస్థకూ ఈ స్థాయిలో సహకారం లభించిన దాఖలాలు లేవన్నారు.


వివరాలు 2లో..


## చలికి వణుకుతున్న జనం



రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీని ఫలితంగా చలి తీవ్రత అనూహ్యంగా పెరగడంతో సామాన్య ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది కనిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు సగం వరకు తగ్గినట్లు


వివరాలు 2లో..


## 20 న కొలువుదీరనున్న బిహార్ ప్రభుత్వం, హాజరుకానున్న మోదీ




న్యూ దిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎన్డీయే కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నద్ధమవుతోంది. ఈ నెల 20 న ప్రమాణ స్వీకారం ఉంటుందని ఎన్డీయే వర్గాల సమాచారం. ఇందు కోసం భారీ ఏర్పాట్లకు ప్లాన్ చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులు, కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వేడుకలో పాల్గొనున్నారు. జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా సహా పలువురు ఎన్డీయే సీనియర్ నేతలు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ఏర్పాటు, మంత్రి వర్గం కూర్పు తదితర అంశాల పై చర్చ జరిగింది. కేబినెట్ కూర్పునకు సంబంధించి ఒక ఫార్ములా పైనా చర్చించనట్లు సమాచారం. ఈ ఫార్ములా ప్రకారం ఎన్డీయే లోని పార్టీలకు ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి పదవి చొప్పున


వివరాలు 2లో..


## చమురు కొనుగోలులో అక్టోబర్ నెలలో రెండో స్థానంలో భారత్

న్యూ దిల్లీ : అమెరికా ఆంక్షలు విధించినా రష్యా నుంచి చమురు కొనుగోలులో భారత్ ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. రష్యా నుంచి ఇంధనం కొనుగోలులో భారత్ రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో చైనా ఉంది. ఈ విషయాన్ని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ సంస్థ వెల్లడించింది. ఒక్క అక్టోబర్ నెల లోనే దాదాపు 2.5 బిలియన్ యూరోల విలువ కలిగిన చమురును రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసినట్లు స్పష్టం చేసింది.


వివరాలు 2లో..




# మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు

మొదటి పేజీ తరువాయి

సమాచార హక్కు ఉద్యమాలను రామోజీరావు ప్రోత్సహించారని, ప్రజాస్వామ్య పరిరక్షణలో రామోజీరావు కీలక పాత్ర పోషించారని జస్టిస్ రమణ కీర్తించారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం ప్రశంసనీయమని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళ-సంస్కృతి, మహిళా సాధికారత, యూత్ ఐకాన్ విభాగాల్లో అవార్డులివ్వడం హర్షణీయమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సమాజసేవలో ప్రజల్ని భాగస్వాములను చేసిన వ్యక్తి రామోజీరావు అని, ఎలాంటి విపత్తు వచ్చినా తనదైన శైలిలో సేవలు అందించారని చంద్రబాబు తెలిపారు. రామోజీరావు ఒక్క పిలుపు ఇస్తే ప్రజలు బాగా స్పందించేవారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఒక సీఎంగా తెలుగు భాషను కాపాడేందుకు ఏమైనా చేస్తానని, రామోజీ రావు స్ఫూర్తిగా తెలుగు భాష సంరక్షణ కోసం ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా చంద్రబాబు మాట ఇచ్చారు. రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరమంటే నాలుగు అద్భుతాలు గుర్తొస్తాయని, అందులో మొదటిది ఛార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ, నాలుగు రామోజీ ఫిల్మ్‌సిటీ అని సీఎం చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ ఆస్కార్ అవార్డుల వరకు ఎదిగిందంటే ఇందులో రామోజీ ఫిల్మ్ సిటీ ఎంతో తోడ్పాటునందించిందని సీఎం తెలిపారు. ఉదయం లేవగానే ఈనాడు పేపర్ చదవడం రాత్రి ఈటీవీ న్యూస్ చూసి నిద్రపోవడం తెలుగు ప్రజలకు రామోజీరావు అలవాటుగా మార్చారని రేవంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన, సమాజహితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఏడుగురికి రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డులు దక్కాయి. వీరిలో అమలా రూయా (గ్రామీణాభివృద్ధి), శ్రీకాంత్ బొల్లా (యూత్ ఐకాన్), మాధవీలత (సైన్స్ అండ్ టెక్నాలజీ), ఆకాశ్ టాండన్ (మానవసేవ), ప్రసన్న శ్రీ (కళ-సంస్కృతి), జైదీప్ హార్డికర్ (జర్నలిజం), పల్లవి ఘోష్ (మహిళా సాధికారత) ఉన్నారు.

# ఐ బొమ్మ, బప్పం.. బంద్

మొదటి పేజీ తరువాయి

**రెండు కంపెనీలు.. ప్రేమ వివాహం**

ఏపీలోని విశాఖకు చెందిన ఇమ్మడి రవి హైదరాబాద్‌లోనే ఇంజినీరింగ్ చదివాడు. ముంబయిలో ఎంబీఏ పూర్తిచేశాడు. ప్రేమించి పెళ్లాడిన యువతితో మనస్పర్ధలు తలెత్తడంతో నాలుగేళ్ల క్రితం విడిపోయారు. చదువులో చురుగ్గా ఉండే ఇతడు కొంతకాలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేశాడు. అనంతరం గెట్టింగ్ అప్, ఈఆర్ ఇన్ఫోటెక్ పేర్లతో ఐటీ కంపెనీలు ప్రారంభించాడు. కొన్నాళ్లకు వాటిని మూసివేశాడు. 2018 నుంచీ కూకట్‌పల్లిలోని గేటెడ్ కమ్యూనిటీలో ఒంటరిగా ఉంటూ తరచూ విదేశాలకు వెళ్లొస్తున్నాడని స్థానికులు తెలిపారు. కొన్నేళ్ల క్రితం ఓటీటీ సర్వర్లను హ్యాక్ చేసి సినిమాలు, వెబ్‌సిరీస్‌లను పైరసీ చేయడం ప్రారంభించాడు. వాటి కోసం 100కు పైగా వెబ్‌సైట్లను కొనుగోలు చేశాడు. పైరసీ గుట్టు బయటపడి ఒక వెబ్‌సైట్‌ను తొలగించినా మిగిలిన వాటిని ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకునేవాడు. కూకట్‌పల్లిలోని అతడి నివాసంలో పోలీసులు కొన్ని హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు.

వాటిలో రెండు వేల సినిమాల వరకు ఉండొచ్చని అంచనాకు వచ్చారు. వెబ్‌సైట్లలో సినిమాలు తొలగించినా మరోసారి అప్‌లోడ్ చేసేందుకు హార్డ్‌డిస్క్‌లో నిల్వ చేసినట్టు పోలీసుల ఎదుట రవి అంగీకరించినట్లు సమాచారం. అతడు పైరసీ నెట్‌వర్క్‌ను ప్రపంచస్థాయిలో విస్తరించినట్టు ప్రాథమికంగా గుర్తించారు. యూకే కేంద్రంగా ఇతడి నేతృత్వంలో కొన్ని సాంకేతిక బృందాలు పనిచేస్తున్నట్టు తెలిసింది. నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న హార్డ్‌డిస్క్‌లు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్లను పోలీసులు విశ్లేషిస్తున్నారు. ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా మరికొన్ని కీలక అంశాలు బయటకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు.

తెరవెనుక కథ ఇది... పైరసీ రాకెట్ వెనుక అసలు సూత్రధారులు ఎవరనేది తేలాల్సి ఉంది. వెబ్‌సైట్లలో ఉచితంగా కొత్త సినిమా వీక్షించే అవకాశం కల్పించటం వెనుక అసలు మర్మం ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రచారం కల్పించడమేనని పోలీసులు నిగ్గు తేల్చారు. నిందితుడి నెట్‌వర్క్‌ను ఛేదిస్తే మరింత సమాచారం బయటపడుతుందని భావిస్తున్నారు. ఈ నిమిత్తం చంచల్‌గూడ జైలులో ఉన్న రవిని పోలీసు కస్టడీకి తీసుకోనున్నారు.

**‘తప్పుడు దారిలో నడిచి చెడ్డపేరు తెచ్చాడు’**

ఇమ్మడి రవికుమార్ సొంతూరు విశాఖ నగర పరిధి పెదగదిలి సమీపంలోని సాలిపేట. తాజాగా హైదరాబాద్ పోలీసులు రవిని అరెస్టు చేయడంతో మీడియా అతని తండ్రి అప్పారావును కలిసి.. రవి గురించి ఆరా తీసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారుడితో తనకు కొన్నేళ్లుగా సంబంధాలు లేవని పేర్కొన్నారు. తప్పుడు మార్గంలో నడిచి కుటుంబానికి చెడ్డపేరు తెస్తున్నాడని వాపోయారు.

# అయ్యప్ప భక్తులకు డాక్టర్ల ముఖ్య సూచన

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఏటా మండలపూజా మహోత్సవం, మకరవిళక్కు సమయంలో అయ్యప్ప భక్తులు మాలధారణ చేసి కేరళ లోని శబరిగిరీశుడిని దర్శించుకుంటారు. మండలపూజా మహోత్సవంలో భాగంగా నవంబర్ 16 వ తేదీ నుంచి శబరిమల లోని అయ్యప్పస్వామి గుడి తలుపులు తెరుచుకున్నాయి. ఈ రోజు నుంచి అయ్యప్ప స్వామి తన భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు. ఇక ఇప్పటికే అయ్యప్ప మాల వేసిన లక్షలాది మంది భక్తులు, అయ్యప్పను దర్శించుకు నేందుకు శబరిమలకు వెళ్తున్నారు. ఈసారి శబరిమలకు భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉండటంతో కేరళ వైద్యారోగ్య శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. శబరిగిరీశుడిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు పలు సూచనలు చేసింది. ‘బ్రెయిన్ ఫీవర్’ పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని కోరింది. కేరళలో ఇటీవల ప్రమాదకరమైన ప్రైమరీ అమీబిక్ మెనింజోఎన్సెఫలైటిస్ (పామ్) వ్యాధి - దీనిని ‘బ్రెయిన్ ఈటింగ్ అమీబా’ ఫీవర్ అని, మెదడు వాపు వ్యాధి అని పిలుస్తుంటారు. దీని బారిన పడకుండా పలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. భక్తులు శబరిమల సన్నిదానం లోని నదులు, చెరువులు, కాలువల్లో స్నానం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరింది. నీటిలో నెగ్లేరియా ఫంఔలేరి అనే అమీబా ఉండే అవకాశం ఉందని, ఇది ముక్కు ద్వారా మెదడుకు చేరి ప్రమాదకర స్థితిని తీసుకురావొచ్చని పేర్కొంది. దీనికి సంబంధించి కేరళ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ విజయ్ కుమార్ పురుషోత్తం పలు సూచనలు చేశారు. భక్తులు స్నానం చేసేటప్పుడు నదులు, సెలయేర్ల నీరు ముక్కు ద్వారా లోనికి పోకుండా చూసుకోవాలన్నారు. తలనొప్పి, జ్వరం, వాంతులు, మూర్ఛలు వంటి సూచనలు కనిపించినప్పుడు వెంటనే వైద్యుల సాయం తీసుకోవాలని కోరారు. త్వరితగతిన డయాగ్నసిస్ లేకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశం కూడా ఉందని హెచ్చరించారు.

# చలికి వణుకుతున్న జనం

మొదటి పేజీ తరువాయి

వాతావరణ శాఖ స్పష్టం చేసింది. సాయంత్రం ఆరు గంటల నుంచే చల్లని గాలులు వీచడం ప్రారంభమై, తెల్లవారుజామున 4 నుంచి 6 గంటల మధ్య అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ఏజెన్సీలలో ఈ చలి ప్రభావం అధికంగా ఉంది. అనేక చోట్ల ప్రజలు చలి నుంచి ఉపశమనం పొందడానికి మంటలు వేసుకుంటున్నారు. ఉదయం పూట కూడా చలి ప్రభావం కొనసాగుతుండటంతో, వృద్ధులు, చిన్నారులు ఇళ్లలోంచి బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. రాగల మూడు రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల సెంటీగ్రేడు నుండి 4 డిగ్రీల సెంటిగ్రేడు వరకు తక్కువగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గడిచిన వారంరోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 20 డిగ్రీల నుండి కొన్నిచోట్ల 15, మరికొన్ని చోట్ల 10 డీగ్రీల సెల్సియస్ వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు పేర్కొంది.

**సిర్పూర్‌లో 7.4 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత:**

రాష్ట్రంలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతల కుమరం భీం అసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ లో 7.4 డిగ్రీ సెల్సియస్ నమోదైంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో అత్యల్పంగా 10 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అత్యవసరమైతే తప్ప ఉదయం పూట ప్రయాణాలను తగ్గించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# విశాఖ ఉక్కును నిలబెట్టడానికి రూ.14 వేల కోట్ల ఆర్థికసాయం

మొదటి పేజీ తరువాయి

సీఐఐ సదస్సులో విశాఖ ఉక్కు కర్మాగారం గురించి సీఎం చంద్రబాబు చెప్పిన మాటలను.. వైకాపా నాయకులతో కలిసి కొందరు వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం ఓ వీడియో విడుదల చేశారు. ‘చంద్రబాబు కృషితోనే ఉక్కు కర్మాగారం లాభాల బాటలో నడుస్తోంది. అపోహలు సృష్టించే ప్రయత్నాలను కార్మికులు, ప్లాంటు సిబ్బంది తిప్పికొట్టాలి’ అని శ్రీనివాసరావు కోరారు. నేడు విశాఖ ఉక్కు కర్మాగారం నడుస్తోందంటే అందుకు కూటమి ప్రభుత్వమే కారణమని స్పష్టంచేశారు. ‘చంద్రబాబు 2000 సంవత్సరంలో రూ.1,350 కోట్లు తీసుకొచ్చి అప్పట్లో పరిశ్రమను నిలబెట్టారు. ప్లాంటు విషయంలో కార్మికులు, యాజమాన్యం, ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో.. ప్రతిపక్షానికీ అంతే ఉంది. కార్మికుల్ని భయాందోళనలకు గురిచేసే తప్పుడు ప్రచారాల్ని మానుకోవాలి’ అని హితవు పలికారు.

## 20 న కొలువుదీరనున్న బిహార్ ప్రభుత్వం, హాజరుకానున్న మోదీ

మొదటి పేజీ తరువాయి

కేటాయిస్తారని తెలుస్తోంది. ఆ ప్రకారం బీజేపీకి 15 నుంచి 16, జేడీయూకు 14, చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీ (ఆర్వీ)కి 3, జితిన్ రామ్ మాంఝీ హెచ్ఏఎం(సెక్యులర్)కు ఒకటి, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ ఆర్ఎల్ఎంకు ఒక మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. నితీష్ కుమార్ పేరును సీఎంగా ఎన్డీయే అధికారికంగా ప్రకటించాల్సి ఉండగా, ఆయనకు పాశ్వాన్, మాంఝీ మద్దతు ప్రకటించారు. ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22 వ తేదీతో ముగియనుంది.

## ఢిల్లీ పేలుడు ఘటన.. మరో వైద్యురాలు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

చేసి, ఆమెను అదుపు లోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును స్వాధీనం చేసుకున్న పోలీసులు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. మొబైల్, సిమ్ కార్డు ద్వారా మరింత సమాచారం తెలిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దాదాపు 200 మంది కాశ్మీర్ వైద్యుల పైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువున్న కశ్మీర్ విద్యార్థుల పైనా నిఘా పెట్టినట్లు అధికారులు తెలిపారు. మరో వైపు ఢిల్లీలో పేలుడుకు కారణమైన ఐ20 కారు నడిపిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని భద్రతా ఏజెన్సీ సంస్థలు గుర్తించాయి. అలానే అతడితో సంబంధమున్న మరో ఐదుగురు వైద్యులను అదుపు లోకి తీసుకున్నారు. వారందరికీ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. దీంతో వారితో కలిసి చదువుకున్న, పని చేస్తున్న ఇతర వైద్యుల పైనా అధికారులు నిఘా పెట్టారు. ఉగ్ర కుట్రలో ఫరీదాబాద్ లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండడం, నిందితులకు సంబంధించిన మరో కారు కూడా అక్కడే లభ్యం కావడంతో క్యాంపస్ లో భద్రత కట్టుదిట్టం చేశారు. అంతే కాక క్యాంపస్ మొత్తాన్ని ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. శనివారం అక్కడే చదివిన మరో ఇద్దరినీ ఎన్ఐఏ అధికారులు అదుపు లోకి తీసుకున్నారు.

## చమురు కొనుగోలులో అక్టోబర్ నెలలో రెండో స్థానంలో భారత్

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం రష్యా నుంచి శిలాజాలు, ఇంధన కొనుగోళ్లలో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు వెల్లడించింది.రష్యా నుంచి 2.5 బిలియన్ యూరోల విలువ కలిగిన చమురును అక్టోబర్ నెలలో భారత్ కొనుగోలు చేసినట్లు సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ సంస్థ తాజాగా వెల్లడించింది. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు విషయంలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇక మొదటి స్థానంలో చైనా ఉన్నట్లు తెలిపింది. అయితే అక్టోబర్ 22న రష్యాలోని చమురు సంస్థలైన రోస్ నెఫ్ట్, లూక్ ఆయిల్ పై అమెరికా ఆంక్షలు విధించింది. చమురు వాణిజ్యం పై వచ్చిన లాభాలను రష్యా, ఉక్రెయిన్ పై యుద్ధానికి ఖర్చు చేస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతంలో చాలాసార్లు ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 22 న ఈ ఆయిల్ సంస్థల పై అమెరికా ఆంక్షలు విధించింది. అయితే అమెరికా ఆంక్షలతో భారత్ లోని ఆయిల్ రిఫైనరీ సంస్థలైన రిలయన్స్, హెపీసీఎల్- మిట్టల్, మంగళురు రిఫైనరీ, పెట్రో కెమికల్స్ లిమిటెడ్ తమ కొనుగోళ్లను నిలిపివేశాయి. మరోవైపు రష్యా అక్టోబర్ లో భారత్ కు 60 మిలియన్ బారెల్స్ క్రూడ్ ఆయిల్ ను ఎగుమతి చేసింది. కేవలం రోస్ నెఫ్ట్, లూక్ ఆయిల్ సంస్థల నుంచే దాదాపు 45 మిలియన్ బారెల్స్ ముడి చమురు ఎగుమతి అయినట్లు సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ సంస్థ తెలిపింది. గతంలో మిడిల్ ఈస్ట్ దేశాల పై ఆధార పడిన భారత్.. 2022 ఉక్రెయిన్- రష్యా యుద్ధం ప్రారంభం నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఇదే క్రమంలో రష్యా ముడి చమురు పై డిస్కౌంట్లు పెట్టడంతో భారత్ లాంటి అనేక దేశాలు రష్యాతో వాణిజ్యం పెంచుకున్నాయి. దాంతో రష్యా నుంచి భారత్ ముడి చమురు కొనుగోలు 1 శాతం నుంచి కొద్దికాలంలోనే దాదాపు 40 శాతానికి పెరిగింది. సెప్టెంబర్ లో 3.6 బిలియన్ యూరోల చమురును భారత్ దిగుమతి చేసుకుంది.

## సామాజిక మాధ్యమాలలో వ్యక్తిత్వ హననం దురదృష్టకరం

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగం కల్పించిన వెసులుబాటు వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళగిరిలో ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..‘ప్రజాస్వామ్యం గాడి తప్పినప్పుడు న్యాయ వ్యవస్థే దానిని సరిదిద్దుతోంది. మీడియా రంగంలో ఇటీవల చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. సోషల్ మీడియాలో అందరూ రచయితలే, అందరూ సంపాదకులే. అయితే, సామాజిక మాధ్యమాలను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం దురదృష్టకరం. ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయి. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న మనం ఇప్పుడు నాలుగో స్థానానికి చేరుకున్నాం. వచ్చే ఏడాది మూడో స్థానానికి, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది లక్ష్యం’ అని చంద్రబాబు పేర్కొన్నారు.

## విశాఖ ఉక్కును నిలబెట్టడానికి రూ.14 వేల కోట్ల ఆర్థికసాయం

మొదటి పేజీ తరువాయి

సీఐఐ సదస్సులో విశాఖ ఉక్కు కర్మాగారం గురించి సీఎం చంద్రబాబు చెప్పిన మాటలను.. వైకాపా నాయకులతో కలిసి కొందరు వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం ఓ వీడియో విడుదల చేశారు. ‘చంద్రబాబు కృషితోనే ఉక్కు కర్మాగారం లాభాల బాటలో నడుస్తోంది. అపోహలు సృష్టించే ప్రయత్నాలను కార్మికులు, ప్లాంటు సిబ్బంది తిప్పికొట్టాలి’ అని శ్రీనివాసరావు కోరారు. నేడు విశాఖ ఉక్కు కర్మాగారం నడుస్తోందంటే అందుకు కూటమి ప్రభుత్వమే కారణమని స్పష్టంచేశారు. ‘చంద్రబాబు 2000 సంవత్సరంలో రూ.1,350 కోట్లు తీసుకొచ్చి అప్పట్లో పరిశ్రమను నిలబెట్టారు. ప్లాంటు విషయంలో కార్మికులు, యాజమాన్యం, ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో.. ప్రతిపక్షానికీ అంతే ఉంది. కార్మికుల్ని భయాందోళనలకు గురిచేసే తప్పుడు ప్రచారాల్ని మానుకోవాలి’ అని హితవు పలికారు.

# ఎన్టీఆర్ తోనే బడుగులకు రాజ్యాధికారం






- తెలుగు జాతీ గుండె చప్పుడు అన్న ఎన్టీఆర్.
- ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ.
- అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ విగ్రవిష్కరణ.
- మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు చేస్తా మంత్రి సవిత.

**సోమందేపల్లి, పెన్ సత్తా, నవంబర్ 12:** ఎన్టీఆర్ తోనే బడుగులకు రాజ్యాధికారం వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలో నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభించారు. అంతకుముందు సోమందేపల్లె లోని కొత్తపల్లి క్రాస్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా వచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్టీఆర్ తోనే బడుగులకు రాజ్యాధికారం ఏర్పడిందని, ఎన్టీఆర్ పేరే ఒక ప్రపంచమని, ఈ పేరే ఒక చరిత్ర అన్నారు. తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ చిరస్థాయిలో ఉంటారని తెలుగోడి ఆత్మగౌరవాన్ని నినాదంతో ఢిల్లీ గడ్డను, ఆనాటి ఢిల్లీ పెద్దలను గడగడలాడించారు. నియోజక వర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కలుగలేదన్నారు. అటువంటి సమయంలో అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశ పార్టీని స్థాపించి, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. సర్పంచులుగా, జెడ్పీటీసీలుగా, జెడ్పీ చైర్మన్లగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎన్టీఆర్ అవకాశమిచ్చారన్నారు. పూల వ్యాపారం చేసుకునే తన తండ్రి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. బడుగుల బాంధవు డైన అన్న ఎన్టీఆర్ విగ్రహానికి తన జన్మధన్య మైందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందిన తనలాంటి వారెందరికో రాజకీయ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన విగ్రహాలను నియోజక వర్గ వ్యాప్తంగా మండల, పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదే విధంగా తండ్రికి తగ్గ తనయుడుగా బాలయ్య సినిమా రాజకీయ రంగంలో సింహంలా గర్జిస్తున్నారని, సమాజ సేవలోను బాలయ్య తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. బసవతారకం ట్రస్ట్ చైర్మన్ గా క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు ఆపద్బాంధవుడుగా నిలిచారన్నారు. అటు సినిమా రంగంలో ఇటు సామాజిక రంగంలో బాలయ్య చేస్తున్న సేవలు గాను అవార్డు ఆయనకు దాసోహం అవుతున్నాయని అన్నారు. బాలయ్య చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించడం ద్వారా నా జన్మ ధన్యమైందని అని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధుర రెడ్డి, ధర్మవరం ఇంచార్జి పరిటాల శ్రీరామ్, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున బాలయ్య అభిమానులు పాల్గొన్నారు.

# రజకుల కలను సాకారం చేస్తున్న సర్పంచ్ సిరిపురపు.





ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులతో ధోబీఖానా ఏర్పాటుకు శ్రీకారం.

**పరవాడ, పెన్ సత్తా, నవంబర్ 16:** మండల కేంద్రం పరవాడలో గల రజకుల ఎన్నో ఏళ్ల నాటి కళ సాకారం కానుంది. స్థానిక సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు రజకులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేశారు. సర్పంచ్ సిరిపురపు అభ్యర్థన మేరకు ఎన్.టి.పి.సి. సి ఎస్ ఆర్ నిధులు 8 లక్షల రూపాయలు రజకుల ధోబీఖానా ఏర్పాటుకు మంజూరు అయ్యాయి. ఈ మేరకు పరవాడ పెద్ద చెరువు కళింగ దిగువున రజకుల ధోబీఖానా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నిధులతో ఆ ప్రాంతంలో రూఫ్ టాప్ షెడ్డు, వాటర్ ట్యాంక్, బట్టలు ఉతుక్కునేందుకు వీలుగా చిన్న ట్యాంకులతో కూడిన 8 బల్లలు, డ్రైన్ నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు పాల్గొని ధోబీఖానా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తమ కల నెరవేరుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ రజకులు సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన అభ్యర్థన మేరకు ధోబిఖానా నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేసిన ఎన్టిపిసి యాజమాన్యానికి సర్పంచ్ సిరిపురపు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పయిల రామ చంద్రరావు, పెద్ద చెరువు ఆయుకట్టుదారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ పరవాడ మండల అధికార ప్రతినిధి బండారు రాజు, జనసేన నాయకులు బొద్దపు అయ్యబాబు, వార్డు మెంబర్ సిరిపురపు రాజేష్, చొప్ప సతీష్, జానీ రాంబాబు, గోపాల్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, రజక సంఘం అధ్యక్షులు వాడపర్తి విశ్వేశ్వర రావు, కోశాధికారి గూనూరు రవి, రజక సంఘం సభ్యులు నాగరాజు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# భారీ పరిశ్రమలతో యువతకు ఉపాధి ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఆదివారపుపేట గంగానమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ పుట్టా.

**ఏలూరు, పెన్ సత్తా, నవంబర్ 16:** ఏలూరు ఆదివారపుపేట గంగానమ్మ జాతర సందర్భంగా ఆదివారం ఉదయం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సందర్శించారు. గంగానమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన ప్రజలను భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. గంగానమ్మ తల్లి ఆశీస్సులతో ఏలూరు ప్రజలంతా సుఖ, సంతోషాలు, ఆయురారోగ్య ఆనందాలతో ఉండాలని కోరుకుంటున్నాట్లు ఎంపి తెలిపారు. అనంతరం అక్కడకు వచ్చిన విలేకరుల తో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు పార్లమెంట్ పరిధిలో గత ఏడాదిన్నరగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 12 ఆర్వోబీలు, రోడ్లు నిర్మిస్తున్నామని, ఏలూరు ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొని వచ్చి యువతకు ఉపాధి కల్పించేందుకు గట్టి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీకి ఏలూరు ప్రాంతం ఎంతో అనువైనదిగా గుర్తించామని, ఇటీవల నూజివీడు దగ్గర ఒక ఇండస్ట్రీకి శంకుస్థాపన కూడా చేయడం జరిగిందన్నారు. కొద్ది రోజుల్లో మరికొన్ని పరిశ్రమలు ఏలూరుకు రాబోతున్నాయని అలాగే పోలవరం ప్రాంతంలో కూడా ఒక భారీ పరిశ్రమను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. జిల్లాలో మహిళల అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, తప్పిపోయిన బాలికలు, మహిళల ఆచూకీ కనిపెట్టేందుకు ఆధునిక సాంకేతికత ఉపయోగించి పోలీసు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.








## వైసీపీ కార్యాలయం పై దాడి హేయమైన చర్య.

- వైసీపీ కార్యాలయాన్ని పరిశీలించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య.







**హిందూపురం, పెన్ సత్తా, నవంబర్ 16:** వైసీపీ కార్యాలయం పై టీడీపీ గుండాలు చేసిన దాడి అత్యంత హేయమైన చర్య అని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం టీడీపీ గుండాలు దాడి చేసిన హిందూపురం వైసీపీ కార్యాలయాన్ని పార్టీ నాయకులతో తలారి రంగయ్య పరిశీలించారు.

ఈ సందర్బంగా తలారి రంగయ్య మాట్లాడుతూ వైసీపీ కార్యాలయం పై టీడీపీ గూండాలు దారుణంగా దాడి చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు తమ విధులను సరిగా నిర్వర్తించడం లేదు, వేణు రెడ్డి ఏం తప్పు మాట్లాడారో చెప్పండి అని ప్రశ్నించారు. హిందూపురం సమన్వయకర్త దీపిక, వేణురెడ్డి, నాయకులకు కార్యకర్తలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, కళ్యాణదుర్గం రూరల్, బ్రహ్మసముద్రం మండలాల కన్వీనర్లు గోళ్ళ సూరి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షులు బొమ్మయ్య, యువజన విభాగమ అధ్యక్షులు తలారి చరణ్, మునిసిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్టు మురళి, వికలాంగుల విభాగం అధ్యక్షులు పాతలింగ, బీసీ సెల్ మండల అధ్యక్షులు మంజు, మోహన్, బ్రహ్మసముద్రం మండల ఉపాధ్యక్షులు కొండాపురం రాము,మల్లి, యూత్ వింగ్ మండల అధ్యక్షులు పులికల్లు మల్లి, విద్యార్థి విభాగం నాయకులు షేక్షావలి, వైసీపీ నాయకులు చిరంజీవి, వంశీ, రాముతదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర వనభోజన కార్యక్రమంలో మంత్రిటీజీ భరత్





**కర్నూలు, పెన్ సత్తా, నవంబర్ 16:**సగర ఉప్పర సోదరుల ఆత్మీయ సమావేశం, వనభోజన కార్యక్రమములో

ముఖ్య అతిథులుగా పాల్గొన పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ. ఆదివారం కర్నూల్ సిటీ లో భగీరథ సగర ఉప్పర ఆత్మీయ సమావేశం, వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరిశ్రమల శాఖ మాత్యులు టీజీ భరత్ రాష్ట్ర సగర సంక్షేమ డెవలప్మెంట్ కార్పొరేషన చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర సగర డైరెక్టర్ మాదన్న, రాష్ట్ర డైరెక్టర్, లాయర్, పత్తికొండ ఎల్.వి.ప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ నంద్యాల సురేష్, సగర కుల పెద్దలు కోడుమూరు రాము, శ్రీశైలం ట్రస్ట్ డైరెక్టర్ శివమ్మ, కర్నూలు జిల్లా సగర కుల పెద్దలు సగర సోదరీమణులు వేలాది మంది పాల్గొని ఈ వనభోజన ఆత్మీయ సమావేశం జయప్రదం చేసినారు. ఈ సందర్భంగా భరత్ కి కర్నూలు జిల్లాలో పట్టణంలో భగీరథ విగ్రహం, కర్నూల్ టౌన్ నందు సగర భవన్ నిర్మించి ఇవ్వాలని వినతి పత్రం అందజేసినారు. భరత్ మాట్లాడుతూ తప్పకుండా మీ కోరిక నెరవేరుస్తానని సభావేదిక ద్వారా హామీ ఇచ్చారు.

# కొత్తకోట నుండి అభ్యుదయం సైకిల్ యాత్ర

● మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన ర్యాలీ బుచ్చయ్యపేట, చోడవరం వరకు.



**అనకాపల్లి, పెన్ సత్తా, నవంబర్ 16:**
మాదక ద్రవ్యాల దుష్పరిణామాల పై ప్రజల్లో అవగాహన పెంపొందించడాన్ని లక్ష్యంగా చేసుకొని విశాఖపట్నం రేంజ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభ్యుదయం సైకిల్ యాత్ర (పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు) ఆదివారం కొత్తకోట గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. కోత్తకోట గ్రామంలో సైకిల్ ర్యాలీ ని చోడవరం ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, మండల అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణలో సమాజం మొత్తం బాధ్యతతో ముందుకు రావాలి. సైకిల్ ర్యాలీలు యువతలో చైతన్యం నింపుతూ, డ్రగ్స్ ప్రమాదాల పై స్పష్టమైన అవగాహన సృష్టిస్తున్నాయి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రమాణ స్వీకారం చేయించి, మాదక ద్రవ్యాల దూరం అవసరాన్ని వివరించారు. అనంతరం ర్యాలీ బుచ్చయ్యపేట మండలం వైపు రావికమతం ద్వారా సాగింది.

వడ్డాది జంక్షన్ వద్ద పోలీసు సిబ్బందికి డీఐజి ప్రోత్సాహం. మధ్యాహ్నం బుచ్చయ్యపేట మండలం, వడ్డాది జంక్షన్ వద్ద సైకిల్ ర్యాలీలో పాల్గొంటున్న పోలీస్ సిబ్బందిని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి స్వయంగా అభినందించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు..అనంతరం వడ్డాది జంక్షన్ నుండి విజయరామరాజుపేట బ్రిడ్జి వరకు డీఐజీ స్వయంగా సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొని యువతకు ఉదాహరణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. చోడవరం మండలానికి ర్యాలీ చేరిక. సాయంత్రం సైకిల్ ర్యాలీ చోడవరం మండలం %ಡ% గ్రామ జూనియర్ కాలేజీ వద్ద భారీగా చేరుకుంది. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు, సర్కిల్ ఎస్సైలు ఎం.శ్రీనివాసరావు, ఎం.రఘు వర్మ, ఎ.శ్రీనివాసరావు, పి.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. డీఐజీ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ

యువ శక్తి అభివృద్ధి దిశగా అడుగు వేయాలి కానీ మాదక ద్రవ్యాల వైపు కాదని, యువత మాదక ద్రవ్యాలకు 'నో' అనేదే నిజమైన విజయం అన్నారు.

డ్రగ్స్ దూరం%ొ% అభివృద్ధి వైపు ప్రయాణం.

దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, మీ శక్తి, ప్రతిభ, ఆత్మవిశ్వాసమే అభ్యుదయ భారతానికి బలమైన శక్తి అని డీఐజీ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు యువతను నిశ్శబ్దంగా ఖాళీ చేసే శత్రువులని హెచ్చరించారు.

ప్రస్తుతం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభ్యుదయం సైకిల్ యాత్ర లక్ష్యం. యువతను మాదక ద్రవ్యాల ప్రమాదాల నుండి దూరంగా ఉంచడం.

ఆరోగ్యవంత మైన, పురోగామి భవిష్యత్తు వైపు నడిపించడం. యువత శారీరక, మానసిక ఆరోగ్యాలు, కుటుంబాలు, సమాజంపై మాదకద్రవ్యాలు చూపే తీవ్ర ప్రభావాన్ని డీఐజీ గారు వివరించారు. ఈ సందర్భంగా యువతకు సూచనలు ఇచ్చారు.మాదకద్రవ్యాలకు ఏ పరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వకండి ు అడ్డుకట్ట వేయండి. తప్పుదారిలో ఉన్న స్నేహితులను సరైన మార్గం వైపు నడిపించండి. అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని సమాజానికి బాధ్యతగా నిలవండి. నైపుణ్య శిక్షణలు, విద్యా అవకాశాలు, క్రీడలు, స్టార్టప్ కార్యక్రమాలు వంటి ఎన్నో అవకాశాలు మీ ఎదుగుదలకు సిద్ధంగా ఉన్నాయని గుర్తుంచు కోండి. పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం పై కఠినమైన చర్యలు తీసుకుంటూ, యువత శ్రేయస్సుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇస్తోందని

డీఐజీ తెలిపారు.

# కాపు వన సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

సంఘం అభివృద్ధికి కలసికట్టుగా కృషి చేయాలి.



**కొత్తపేట, పెన్ సత్తా, నవంబర్ 16:**కార్తిక మాసంలో నిర్వహించే వన సమారాధనలతో ఆధ్యాత్మిక అనుభూతి, ఐక్యత పెంపొందు తుందని, మానవ సంబంధాలు బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు వ్యాఖ్యానించారు. కొత్తపేట బండారు బులిసత్యం%-%చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో తెలగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కాపు వన సమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన వన సమారాధనలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి పూజాకార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా, ఐక్యంగా పనిచేయాలని సూచించారు. సంఘం ఐక్యత కోసం, సంఘంలో పేదలకు సహకారం అందించడానికి ఇటువంటి కార్యక్రమాల అవసరం ఎంతగానో ఉందన్నారు. సంఘ సభ్యులందరూ కల్సి ఒకేతాటి పై నడిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం సులభతరమవుతుందన్నారు. అందరూ ఐక్యతతో కలసిమెలసి, సహాయ సహకారాలు అందించు కుంటూ అభివృద్ధి చెందాలని తెలియజేశారు. తరువాత జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించి, అతిథులకు భోజనాలు వడ్డించారు.

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు



● నాడు ఎన్టీఆర్ నుంచి, నేటి ప్లాంట్ కార్మికుల వరకూ బాబు వెన్నుపోటు బాధితులే.
● తన కుమారుడు రాజకీయ భవిష్యత్ కోసం ప్లాంట్ ప్రైవేటీకరణకు చంద్రబాబు సహకారం.
● ఇది ముమ్మాటికీ ఉత్తరాంధ్రాకు తీరని ద్రోహం.
● చంద్రబాబు తీరు పై ధ్వజమెత్తిన వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు

**విశాఖపట్నం, పెన్ సత్తా, నవంబర్ 16:**
ఎన్నికల ముందు విశాఖ స్టీల్ ప్లాంట్ పరి రక్షణకు అండగా ఉంటామని, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటైన తర్వాత ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామని హామి ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు ఉత్తరాంధ్రా ప్రజలకు, ఉక్కు ఉద్యోగులకు వెన్నుపోటు పొడిచారని వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు నాయుడు కేరాఫ్ అడ్రస్ అని, కేవలం తన కుమారుడు రాజకీయ భవిష్యత్ కోసం ప్లాంట్ ప్రైవేటీకరణకు చంద్రబాబు సహకరిస్తున్నారని స్పష్టం చేశారు. ఇది ముమ్మాటికీ ఉత్తరాంధ్రాకు తీరని ద్రోహమని, చంద్రబాబు పై ధ్వజమెత్తారు. విశాఖలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సు అట్టర్ ప్లాప్ కావడంతో, చంద్రబాబు ఆ కోపాన్ని స్టీల్ ప్లాంట్ కార్మికుల పై చూపిస్తున్నారని ఆక్షేపించారు. ఉత్తరాంధ్రాలో ఖరీదైన భూములను ఇప్పటికే తమ వారికి పప్పు బెల్లాల్లా కట్టబెట్టిన చంద్రబాబు కన్ను ఇప్పుడు లక్షల కోట్ల ఖరీదైన స్టీల్ ప్లాంట్ భూము లపై పడిందని, అందుకే ప్రైవేటీకరణకు మద్ధతిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా వైయస్.జగన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ పోరాటం చేస్తుందని కే కే రాజు స్పష్టం చేశారు. కూటమి పెట్టుబడుల సదస్సు అట్టర్ ఫెయిల్ అయింది అన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విశాఖలో అట్టర్ ప్లాప్ సీఐఐ సమ్మిట్ పెట్టుబడుల సదస్సు నిర్వహించారు. మూడు నెలలుగా ఈ సమ్మిట్ లో వచ్చే పెట్టుబడులు గురించి, చంద్రబాబు సంపద సృష్టి గురించి, దేశ, విదేశాల్లో సైతం పర్యటించి ఆయన తనయుడు లోకేష్ ని రాజకీయంగా పైకి లేపే ప్రయత్నం చేశారు. దీని కోసం మొంథా తుపాన్ లో ప్రజల కష్టాలను సైతం పట్టించు కోలేదు. తుపాన్ లు వస్తుంటాయి, పోతుంటాయి అదేమంత పెద్ద విషయం కాదన్న రీతిలో వ్యవహరించిన ప్రభుత్వ తీరును ప్రజలందరూ గమనించారు. రెండు రోజులు జరిగిన పెట్టుబడుల సదస్సు పై కొంత మంది ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కూటమి సానుభూతి పరులైన వ్యాపారులు సైతం పెదవి విరుస్తున్నారు. వీరంతా ప్రభుత్వం ఆశించిన మేరకు సదస్సు విజయవంతం కాలేదు, ప్రభుత్వ హడావుడి తప్ప నిర్దేశించుకున్న లక్ష్యంలో కనీసం 50 శాతం పెట్టుబడులు కూడా రాలేదని చెబుతున్నారు. దానికి నిన్న చంద్రబాబు నాయుడు సమ్మిట్ లో విశాఖ ఉక్కు గురించి అసహనంతో మాట్లాడిన మాటలే నిదర్శనం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో వెన్నుపోటు అనే మాట వెంటే గుర్తుకు వచ్చేది నారా చంద్రబాబు నాయుడు మాత్రమే. కాళ్లు కడిగి కన్యాదానం చేసి, రాజకీయంగా భవిష్యత్తును ప్రసాదించిన ఎన్టీరామారావు కి 1995 లో వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి పీఠం కైవసం చేసుకున్నప్పటి నుంచి, ఇవాల్టి వరకు ప్రతి ఎన్నికల ముందు ప్రజలకు తియ్యనైన మాటలతో నమ్మించి, తీరా అధికారం లోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట నిలబెట్టు కోకుండా ప్రజలను వంచించడం చంద్రబాబు నైజం అదే ఆయన రాజకీయం అని ఏద్దేవా చేశారు.

లక్షల కోట్ల ఖరీదైన స్టీల్ ప్లాంట్ భూముల పై చంద్రబాబు కన్ను వేసారన్నారు.

అదే విధంగా 2024 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కుకు సంబంధించి మాట్లాడిన మాటలు అందరూ చూశారు. వాటన్నింటినీ మర్చి పోయి నిన్న స్టీల్ ప్లాంట్ ను తెల్లఏనుగుతో పోల్చుతూ ప్లాంట్ కార్మికులే నష్టాలకు కారణం అని మాట్లాడారు. ఒకవైపు ఆంధ్రుల ఆత్మాభిమానం, ఆంధ్రుల హక్కు, విశాఖ ఉక్కు అన్న నినాదంతో వేలాది మంది రైతులు, వేలాది ఎకరాల భూములను ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం త్యాగం చేయడంతో పాటు, 32 మంది ప్రాణత్యాగాల ఫలితంగా విశాఖ ఉక్కును సాధించుకున్నారన్నారు. ఇవాళ చంద్రబాబు నాయుడు ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తన కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం దిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు. ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నారు.

అంతటితో ఆగకుండా నిన్న చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలు వింటుంటే అసలు స్టీల్ ఫ్లాంట్ ను ప్రైవేటీకరించడమే కాకుండా, విశాఖలో స్టీల్ ప్లాంట్ ఉంచుతారా? లేదా? అన్న సందేహం కలుగుతుంది. ఇప్పటికే ఉత్తరాంధ్రాలో ఉన్న కోట్ల రూపాయల ఖరీదు చేసే భూములను, పెట్టుబడుల పేరుతో పప్పుబెల్లాల్లా పంచిపెడుతున్న చంద్రబాబు నాయుడు అదే విధంగా స్టీల్ ప్లాంట్ భూముల పై కన్నేసి, ప్లాంట్ ను నిర్వీర్యం చేసే ధోరణిలో మాట్లాడుతున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలేమయ్యాయి, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటు కూటమి నేతలను సూటిగా ఒక్కటే ప్రశ్నిస్తున్నాం. ఎన్నికల్లో మీరు చెప్పిన మాటలేంటి? పచ్చి అబద్దాలు, తియ్యని మాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత కనీస చిత్తశుద్ధి లేకుండా, ఏక పక్షంగా స్వార్ధపూరిత రాజకీయాలకు మీ వైఖరే నిదర్శనం. విశాఖ ఉక్కు పై చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ తో పాటు కేంద్ర మంత్రి వర్గంలో ఉన్న రామ్మోహన్ నాయుడు విపరీతంగా ప్రగల్భాలు పలికారు. డబుల్ ఇంజన్ సర్కారు ఆధ్వర్వంలో స్టీల్ ప్లాంట్ కు కేప్టివ్ మైన్స్ కేటాయిస్తామన్నారు. కేంద్రంలో ప్రధాని మోదీని ఒప్పించి, పూర్తిగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తాం, ఆ మేరకు కేంద్రంలో ఒప్పందం చేసుకున్నామని మాట్లాడారు. కానీ ఇవాళ ఉత్తరాంధ్ర ప్రజలను పచ్చి మోసం చేస్తున్నారు. ఈప్రాంత ప్రజలను కూటమి నేతలు ఎంత చులకనగా చూస్తున్నారంటే, జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలో పార్టీ ప్లీనరీ సమావేశం పెట్టి పదే, పదే స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడకూడదు, మోదీ, అమిత్ షాలు చాలా బిజీగా ఉంటారు. వాళ్లకు కొద్దిగా బ్రీఫ్ చేస్తే సరిపోదుంతని మాట్లాడతారు. మరో వైపు సీఎం చంద్రబాబేమో పెట్టుబడులు సదస్సు ఫెయిల్ కావడంతో మీ ఆవేశాన్ని, అహంకారాన్ని ఉక్కు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల మీద చూపిస్తూ వారి మీద నిందలు వేస్తున్నారు. మీకు కేంద్ర ప్రభుత్వం మీ మీద ఆధారపడి నడుస్తున్నా మీరు కేంద్రాన్ని ప్రశ్నించే పరిస్థితిలో లేరు. మీరు 2014-19 వరకు దోచుకుని, దాచుకున్న మీ అవినీతి, గతంలో మీ మీదున్న కేసుల నేపథ్యంలో, మీ ఆస్తులను కాపాడు కోవడానికి విశాఖ ఉక్కు, ఉత్తరాంధ్ర ప్రాంత భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తున్నారు. మీ లొసుగులు కోసం రాజీ కోసం స్టీల్ ప్లాంట్ గురించి ఎన్నికల ముందు మీరు చెప్పినదేమిటి, ఇవాళ మీరేం చెబుతున్నారని పాత్రికేయుల ప్రశ్నిస్తే మీకు బుద్ధుందా అని వారి పైనా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. పనిచేయకుండా పడుకుంటే ఎలా లాభాల్లోకి వస్తుందంటూ కార్మికుల మీద నోరు పారేసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ పాలన మరిచి మొద్దు నిద్రపోతుంది. అభివృద్ధి, సంక్షేమం, శాంతి భద్రతలను గాలి కొదిలి వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ విషయంలో కూడా ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ఆడలేక మద్దెలను ఓడిపోమ్మన్నట్టు మీడియా పై విరుచుకు పడుతున్నారు. ఇవాళ చంద్రబాబుకు కేంద్రంతో లొసుగులు, లావాదేవీలు లేకపోతే, ఏపీ రాష్ట్ర భవిష్యత్తు కోసమే మీరు కేంద్రంతో పొత్తు పెట్టుకున్నట్లైతే, విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మీ మద్ధతు ఉపసంహరించు కుంటామని చెప్పండి. తక్షణమే కేంద్రం దిగి వస్తుంది. అవన్నీ మర్చిపోయి, సమస్యను పక్కదోవ పట్టించడం కోసం అధికార అహంకారంతో మాట్లాడుతున్న మీ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం. పెట్టుబడుల పేరుతో మీరు ప్రజలను మోసం చేస్తున్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఉత్తరాంధ్రా ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామనుకుంటే, ఆంధ్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ లాంటి విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడ్డానికి చిత్తశుద్ధితో పనిచేయండి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ప్రభుత్వ రంగంలో కొనసాగేలా మేం బీజేపీ పై ఒత్తడి తెస్తామని, స్టీల్ ప్లాంట్ కి సొంత ఘనులు తీసుకొచ్చి తీరుతామని, ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో పదే, పదే హామీ ఇచ్చారు. ఎన్నికలకు మందు అనేక హామీలిచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్లను నెరవేరుస్తూ ప్లాంట్ ప్రవైటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడంతో పాటు, కార్మికుల పై మీరు మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి. ప్లాంట్ ను 32 విభాగాలుగా విభజించి ప్రైవేటీకరణ కోసం పిలిచిన టెండర్లను కూడా రద్దు చేయాలి. ఇంకా మొదలుకాని మిట్టల్ ప్లాంట్ కు నా చొరవతోనే సొంత గనులు కేటాయించారని నిస్సిగ్గుగా చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ రంగంలో ఉన్న విశాఖ ఉక్కుకు ఎందుకు సొంత గనులు కోసం ప్రయత్నించడం లేదని కే కే రాజు నిలదీశారు. కార్మికులకిచ్చిన హామీ మేరకు ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని కేకే రాజు డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమ పరి రక్షణకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసారు. స్టీల్ పరి రక్షణ సమితి రూపొందించే కార్యాచరణ ప్రణాళికకు అండగా ఉంటామని కే కే రాజు తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో సమన్వయ కర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు తదితరాలు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు గొప్ప పరిపాలన ధ్యక్షుడు శ్రీకృష్ణ దేవరాయలు.

● త్వరలో శ్రీకృష్ణ దేవరాయల ఉత్సవాలు
● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎంపీ బి కే పార్థసారధి.

**సోమందేపల్లి, పెన్ సత్తా, నవంబర్ 16:**
అపర భగీరథుడు గొప్ప పరిపాలన దక్షుడు రాజకీయ దురంధరుడు శ్రీకృష్ణ దేవరాయలు అని మంత్రి సవిత, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి పేర్కొన్నారు. త్వరలో శ్రీకృష్ణ దేవరాయల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సీఎం చంద్రబాబు తోనే కాపులకు మేలు జరుగుతోందని వెల్లడించారు. సోమందేపల్లి మండలం కేంద్రంలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహా ఆవిష్కరణ అంగరంగ వైభవంగా సోమందేపల్లి మండల బలిజ సంఘం ఆధ్వర్యంలో ఎంపీ బీకే పార్థసారథి, అహుడా చైర్మన్ టి సి వరుణ్ తో తోకలిసి మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బలిజ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెనుగొండను రాజధానిగా చేసుకుని రాజ్యమేలిన శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాన్ని ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతమన్నారు. భారతదేశం గర్వించదగ్గ చక్రవర్తుల్లో శ్రీకృష్ణ దేవరాయలు ఒకరన్నారు. ఒక వైపు విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరిస్తూనే మరో వైపు ప్రజారంజక పాలన సాగించారన్నారు. పాలనలో లోటు పాట్లతో పాటు ప్రజా సమస్యలు తెలుసు కోడానికి స్వయంగా శ్రీకృష్ణ దేవరాయలే మారువేషంలో రాజ్యంలో పర్యటించే వారన్నారు. పెనుకొండను రెండవ రాజధానిగా చేసుకుని శ్రీకృష్ణ దేవరాయలు పాలించడం ఈ ప్రాంత వాసులుగా ఎంతో అదృష్టం చేసుకున్నామన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు తన పాలనా కాలంలో చెరువులు నిర్మించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోరుతూ, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

అన్ని రంగాల్లోనూ కాపులు, బలిజలు అభివృద్ధి చెందేలా సీఎం చంద్రబాబు నాయుడు అనేక పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. 2014-19 సమయంలో కాపులకు, బలిజలకు మేలు చేసేలా సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. సోమందేపల్లి మండల కేంద్రంలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహ ఏర్పాటుకు అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత ఎంపీ బీకే పార్థసారథి 50 సెంట్ల స్థలం కేటాయించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే, ఆ స్థలానికి చట్టబద్ధత కల్పిస్తూ పట్టా మంజూరు చేశామని తెలిపారు. ఆ స్థలంలో శ్రీకృష్ణ దేవరాయ భవన నిర్మాణానికి తనవంతు సాయం చేస్తానని తెలిపారు. త్వరలోనే శ్రీకృష్ణ దేవరాయల ఉత్సవాల నిర్వహించనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత 'మహా బలిజ మహానీయులు %-% మన జాతి నిర్మాతలు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ రాయలు ఏలిన కొండ పెనుగొండ అన్నారు. భావితరాలకు ఆయన పరిపాలన మార్గదర్శకం అన్నారు. ప్రజా సంక్షేమం కోసం అప్పటిలోనే ఎన్నో సంక్షేమలు అమలు చేశారన్నారు. చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. అదేవిధంగా ఎంపీ పార్థసారథి 50 లక్షలు బలిజ కులస్తుల కళ్యాణ మండపానికి ప్రకటించారు. అనంతరం బలిజ సంఘం వారికి కేటాయించిన స్థలంలో పెద్ద ఎత్తున వనభోజనాల



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ పార్థసారథి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ టీడీపీ పరిశీలకులు నర్సింహారావు, మాజీ అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మురళి రాయల్, పొగాకు సోమశేఖర్, భవాని రవికుమార్ రాయల్, ఉమేష్ రాయల్, రెడ్డి శేఖర్ రాయల్, బలిజ సంఘం సోమందేపల్లి మండల అధ్యక్షులు అశ్వత్తా, పీజీ మనీ రాయల్, కిరణ్ టైలర్, జవాజి రమేష్, కావేటి ఆదినారాయణ, నవీన్ రాయల్, మంజు రాయల్, గుడిపల్లి తిప్పన్న, కావేటి వెంకటేశు, కొత్తపల్లి వాటర్ కుమార్, గంగాధర్ రాయల్, సుమిత్ర రాయల్, తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, వీరితోపాటుకూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో కాపు, బలిజ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో అదీప్ రాజ్





**పరవాడ, పెన్ సత్తా, నవంబర్ 16:**మండలం తాణాం గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

జడ్పీటీసీ పి.ఎస్ రాజు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్, వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల, పాయకరావుపేట నియోజకవర్గల పరిశీలికులు పయిల శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా అనకాపల్లి పార్లిమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ పీపీపీ పేరుతో 10 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విరమించాలన్నారు. నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తి చేసి, ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని డిమాండ్ చేసారు. దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీల్లో పీపీపీ విధానం అనేది లేదన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి అడుగులు వేసిందన్నారు. వైయస్ జగన్ ప్రభుత్వ హయాం లోనే వాటిలో 7 కాలేజీల నిర్మాణం పూర్తి కాగా, 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభం అయ్యాయన్నారు. వైద్య విద్య అభ్యసించాలన్న పేద విద్యార్థుల ఆశ పై ప్రభుత్వం నీళ్ల జల్లుతుందన్నారు. 50 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఒక్కో మెడికల్ కాలేజీ ఉండగా, ఎకరా రూ.100 కే వాటిని ప్రైవేటుకు ధారా దత్తం చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు, మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజి రావడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. దీన్ని గట్టిగా నమ్మిన వైయస్ జగన్, రూ.8,480 కోట్ల అంచనా వ్యయంతో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలు పెట్టారని తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీల కోసం ఏటా రూ.1000 కోట్ల చొప్పున 5 ఏళ్లు వ్యయం చేస్తే చాలు. కానీ, ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయకుండా, పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ పై ఏకపక్ష నిర్ణయన్నీ వైయస్ ఆర్ సిపి వ్యతిరేకిస్తుందన్నారు. మరో వైపు రాష్ట్రం పెద్ద సంఖ్యలో మెడికల్ సీట్లు కోల్పోతుందన్నారు. గత ఏడాది 750 ఎంబీబీఎస్ సీట్లు సమకూరాల్సి ఉన్నా, చంద్రబాబు ప్రభుత్వ కక్షపూరిత విధానాలతో, 700 సీట్లు కోల్పోయామన్నారు. 2025 %–% 26 లో 1,750 సీట్లు.. అలా మొత్తం 2,450 మెడికల్ సీట్లు మన పిల్లలు కోల్పోతున్నారని తెలిపారు. వీటన్నింటి నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తిచేసి, అన్నింటినీ ప్రభుత్వమే నిర్వహించాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు.

అనంతరం అదీప్ రాజ్ మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ప్రజా ఉద్యమం ప్రారంభమైందని, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు, పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్య ను దూరం చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని వివరించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయం పేదలు, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆనాడు డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు, పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్య అందించే విధంగా ఎంత కృషి చేశారో అందరికీ తెలిసిందే. ఆ బాట లోనే వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకురావాలి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి, పేద విద్యార్థులు డాక్టర్ చదువులు చదవాలి అని గొప్ప ఆశయంతో ముందుకు సాగారు. అలాంటి ప్రజల ఆస్తిని, ప్రైవేట్ వర్గాల చేతుల్లోకి వెళ్లనివ్వం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొని ప్రైవేటీకరణ అడ్డుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా తొలి సంతకం చేసిన పరవాడ జడ్పీటీసీ పి.ఎస్ రాజు. అనంతరం నూతనంగా నియమితు లైన మండల కార్యవర్గ సభ్యులు కి శాలువాతో సత్కరించిన బొడ్డేడ ప్రసాద్, ఆదీప్ రాజ్.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు, వైస్ ఎంపీపీ బుస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెందుర్తి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గాలి చరణ్ రాజ్, మండల ఉప అధ్యక్షుడు పయిల సత్యనారాయణ (బొబ్బిలి), మండల ప్రధాన కార్యదర్శి పయిల రాధ కృష్ణ, కార్యదర్శి నందవరపు శ్రీను, గండి సూరిబాబు, బత్తి అప్పారావు, మండల బి.సి సెల్ అధ్యక్షులు అడ్డురి శ్రీను, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పెద్దిశెట్టి శేఖర్, మండల యువజన విభాగం అధ్యక్షుడు బండారు శ్రవణ్, బొంది అచ్చిబాబు, ఉమ మహేశ్వరి, పాసిల దివ్య, వై.సి.పి నాయకులు, అభిమానులు, ప్రజలు తదితరులు ఉన్నారు.



# గౌరీ కేదారేశ్వర ఆలయంలో కార్తీక అన్న సమారాధనలో పాల్గొన్న శంఖబ్రత భాగ్చి





● కోనేరు పక్కన ఆహ్లాదకర దేవాలయం సిపి.డా.శంఖబ్రత భాగ్చి ప్రశంసలు.

**గోపాలపట్నం, పెన్ సత్తా, నవంబర్ 16:**విశాఖ జీవీఎంసీ 89 వ వార్డు భగత్ సింగ్ నగర్ లోని గణపతి సహిత గౌరీ కేదారేశ్వర ఆలయంలో, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి కి సభ్యులు సాలువాతో సత్కారం చేసి బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. అలాగే గోపాలపట్నం సీఐ ఎల్. సన్యాసి నాయుడు కి కూడా కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. తరువాత కమిషనర్ శంఖబ్రత భాగ్చి కేదారేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన ఆయన కమిటీ సభ్యులు తీర్చిదిద్దిన తీరు పట్ల ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత భాగ్చి మాట్లాడుతూ విశాఖ నగరంలో ఎన్నో దేవాలయాలు చూశాను. కానీ ఇలా కోనేరు పక్కన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న దేవాలయం చాలా అరుదు. ఎంతో చక్కగా, ప్రశాంతంగా ఉంది. అవకాశం దొరికినప్పుడల్లా మళ్లీ దర్శనం చేసుకుంటాను అన్నారు.

అలాగే ఆలయ కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తరువాత నిర్వహించిన కార్తీక అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న సీపీ భాగ్చి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. చుట్టు పక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు కృష్ణ చారి, చంద్రశేఖర్, నాగేశ్వర రావు, సంతోష్ కుమార్, వాసు, ఉగాది నాయుడు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జెడ్పి హై స్కూల్ పూర్వ విద్యార్థులు

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు.

**పరవాడ, పెన్ సత్తా, నవంబర్ 16**: స్నేహం అనేది చదువుకి మాత్రమే పరిమితం కాదు, జీవితాంతం నిలిచే బంధం అని పరవాడ మండలం లోని వాడచీపురుపల్లి జిల్లా పరిషత్తు హై స్కూల్ 2005 / 2006 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు నిరూపించారు. తమతో పాటు కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు కూంద్రపు నర్సింగరావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఎటువంటి జీవనోపాధి లేక ఇంటికే పరిమితమైన తోటి స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సాయంతో బాసటగా నిలిచారు. నాయుడుపాలెం గ్రామ పంచాయతీ, కొండవానిపాలెం గ్రామానికి చెందిన కూంద్రపు నర్సింగరావు 2005- 2006 వరకు వాడచీపురుపల్లి జెడ్పి హై స్కూల్లో తోటి విద్యార్థులతో 10 వ తరగతి వరకు కలిసి చదువుకున్నాడు, తన తోటి స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు అన్న విషయాన్ని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కూంద్రపు నర్సింగరావు స్వగృహానికి వెళ్ళి తోటి స్నేహితుడు నర్సింగరావు పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మీకు మేమంతా అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ మనో ధైర్యాన్ని కల్పించారు. పూర్వ విద్యార్థులు తలో కొంత వేసుకొని తోటి స్నేహితుడు ఆరోగ్య ఖర్చులు నిమిత్తం రూ.57,000/ యాభై ఏడు వేలు రూపాయలు ఆర్థిక సాయాన్ని సమకూర్చి నర్సింగరావు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక సాయంతో బాసటగా నిలిచి పూర్వ విద్యార్థులు సామాజిక స్పృహను చాటుకున్నారని పలువురు స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సమ్మంగి అప్పలరాజు, వియ్యపు అప్పల నాయుడు, చీపురుపల్లి హరిబాబు, పయిల రోహిత్, కోరంగి గణేష్, కూంద్రపు ముత్యాలు, చీపురుపల్లి నేస్తాలు, సబ్బవరపు నరేష్, ఒలిశెట్టి ప్రసాద్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ ను రద్దు చేయండి ఎస్టియు కడప జిల్లా శాఖ.



**కడప, పెన్ సత్తా, నవంబర్ 16:**

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ ను రద్దు చేయాలని కోరుతూ మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ని ఎస్టియు కడప జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, మైదుకూరు ప్రాంతీయ నాయకులు ఆయన స్వగృహంలో కలిసి మెమొరాండం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ టెట్ అనేది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు అసంబద్ధ మైన చర్యగా వారు తెలిపినారు. 25, 30 సంవత్సరాల వయస్సు గల సీనియర్ ఉపాధ్యాయులను టెట్ రాయమనడం ఎంతవరకు సమంజసమని వారు తెలిపినారు. 50 సంవత్సరాల వయస్సు నిండిన ఉపాధ్యాయులను వారు బోధించే సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టుల సిలబస్ తో కూడిన టెట్ పరీక్ష రాయమనడం తలకు మించిన భారంలా తయారైందని ఆయన తెలిపిపారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయుల హక్కులు కాపాడే ఉపాధ్యాయ ఐక్య సంఘాలు ఇన్ సర్వీస్ టీచర్స్ తరపున సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయని, అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేసేలా కృషి చేయాలని కోరారు. విద్యా హక్కుచట్టం- 2009 ని సవరించి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఇప్పుడు జరుగుతున్న మొదటి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు విద్యార్థులకు తలకు మించిన భారంలా తయారైందని, 8 నుండి 14 పేజీలు గల ప్రశ్నాపత్రాలు ఇవ్వడం దారుణమని తెలిపినారు. సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయులతో ప్రశ్నా పత్రాలు తయారు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు వై.వెంకటసుబ్బయ్య, గోశెట్టి రామమోహన్, జి.చంద్రశేఖర్, రమణయ్య, కిరణ్ కుమార్, ఈశ్వరయ్య, విజయుడు, నారాయణ ప్రసాద్, నాగరాజ కుమార్, విజయ నరసింహ రాజు, సుబ్బా రాయుడు, రామతీర్థ ప్రసాద్, రవీంద్ర బాబు, భాస్కర్, చాపాడు మండల నాయకులు సుబ్బా రాయుడు, నందగోపాల్, కృష్ణయ్య, దువ్వూరు మండల నాయకులు ఈశ్వరయ్య, భాష, శంకర ఓబులరెడ్డి, ఖాజీపేట పి.ఓబన్న, రాజుపాలెం వీరబాబు, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశమా?, తెలుగు అమ్మేశామా?




**విశాఖపట్నం, పెన్ సత్తా, నవంబర్ 16:**

తెలుగుదండు ఆధ్వర్యవంలో నిర్వహిస్తున్న టిట్టిభ సత్యాగ్రహం 7 వ రోజుకు చేరుకుంది. విశాఖ మహానగర జివిఎంసి గాంధీ పార్కులో తెలుగుభాష రక్షణ కోసం తలపెట్టిన నిరవధిక నిరాహార నిరసన దీక్షలో పలువురు సాహితీవేత్తలు, కళాకారులు, భాషాభిమానులు పాల్గొని మద్దతు ప్రకటించారు. సత్యాగ్రహ దీక్షా వేదిక పై తెలుగుదండు అధ్యక్షుడు పరవస్తు సూరి మాట్లాడుతూ..ఈ కూటమి ప్రభుత్వం రాక్షస బుద్ధి ప్రదర్శిస్తోందని విమర్శించారు. రాక్షస బుద్ధి అంటే..ప్రతి విషయం లోనూ తప్పుదాచి మాట్లాడే ప్రయత్నం అంటూ వివరణ చేశారు. నేటి నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కూటమి ప్రభుత్వం తెలుగుభాష పై చేస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా.. సాహితీవేత్తలు, సాహితీసంస్థలు, కళాకారులు, కళాసంస్థలు, భాషాభిమానులు బృందాలుగా నిరసన దీక్షలు, నిరసన ప్రదర్శనలు చేయడానికి సిద్ధమౌతున్నారని తెలియజేశారు.

నిరసన దీక్షలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి విద్యార్థులను రెంటికీ చెడ్డ రేవడులను చేసిందని విమర్శించిన నేటి కూటమి ప్రభుత్వం, పాఠశాల విద్యనే సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకొందని దుయ్యబట్టారు. ఈ కూటమి ప్రభుత్వం వెంటనే, యుద్ధ ప్రాతిపదికన అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, సుప్రీం కోర్టులో ఉన్న ఆంగ్లమాధ్యమ వ్యాజ్యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, తెలుగు నేల పై అన్ని బడుల్లో ప్రాథమిక విద్యా బోధన తెలుగులోనే జరుగుటకు చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.

కార్యక్రమంలో డా.పెద వీర్రాజు, డి.వి.సూర్యారావు, డా.విజయగోపాల్, కందళం కనక మహాలక్ష్మి, ధర్మావతి, నాగుల శ్రీనివాస్, భాగవతుల సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీధర్, రవిమోహన్, సూరప్పుడు, శివజ్యోతి, బాదం జ్యోతి, నాగేంద్ర మణి, సంధ్యా ప్రియదర్శిని, తుని నాగమణి, దప్పు సముద్రం, బాబూరావు, సన్యాసిరావు, మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బోండా జగన్నాధం.



**గాజువాక, పెన్ సత్తా, నవంబర్ 16:**నియోజకవర్గం 87 వ వార్డ్ పరిధిలో వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీ లక్ష్మీపురం సత్య సాయి బాబా మందిరం సమీపంలో నూతనంగా బోర్ వేయడం జరిగింది. ఈ బోర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగంగా బాబా గుడి సమీపంలో జీవీఎంసీ నిధులతో ఒక బోర్ వెయ్యడం జరిగింది ఈనెల 23 వ తారీకున జరగబోయే జయంతి వేడుకల్లో వార్డ్ ప్రజలందరూ పాల్గొని బాబా కృపకు బాధ్యతలు అవుతారని. ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన కమిటీ వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్ రాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, చొప్ప నూకరాజు, బొడ్డేటి దేముళ్ళు, గండేపల్లి రాము, మాటూరి రాము, కర్రి కృష్ణ, ఆదినారాయణ, రాంబాబు నాగేశ్వరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడకలో ఎన్టీపీసీ పనులు ఆపాలి


- వైస్సార్సీపీ నాయకుల డిమాండ్



**అచ్యుతాపురం, పెన్ సత్తా, నవంబర్ 16:**
పూడిమడకలో ఎన్టీపీసీ పనులు నిలిపి వేయాలని, పూడిమడకలో గ్రామ సభ పెట్టి ప్రజల సమస్యలు తెలుసుకుని ఆ మేరకు ప్రభుత్వం నడవాలని కోరుతున్నామని పూడిమడక వైస్సార్సీపీ నాయకులు అన్నారు. ఆదివారం వీరు పత్రికా ప్రటన ద్వారా వివరాలు తెలిపారు. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ పనులు వెంటనే ప్రారంభించాలని, పూడిమడకలో పెండింగ్ ఉన్న ప్యాకేజీలు అమలు చేయాలని వీరు డిమాండ్ చేశారు. ఇక్కడ ఉన్న సెజ్ కంపెనీలలో పూడిమడక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. పూడిమడక దగ్గర ఉన్న ఎఫిలియంట్ ట్రీట్మెంట్ లిమిటెడ్ ప్లాంట్ నుండి విడుదలవుతున్న విషవాయువులు నుండి వచ్చే గాలి కాలుష్యం వల్ల పూడిమడక ప్రజలు తీవ్రమైన అనారోగ్యం గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యలన్నీ స్థానిక ఎమ్మెల్యే విజయ్ కుమార్ కి చెప్పడానికి పూడిమడ ప్రజలు ప్రయత్నం చేయగా వినకుండా ఎమ్మెల్యే వెళ్లిపోయారాని అన్నారు. ఇలాగే జరిగితే రానన్న రోజుల్లో పూడిమడక నుండి అతి భారీ స్థాయిలో ఉద్యమాలు జరిగితాయని, కూటమి ప్రభుత్వానికి పూడిమడక వైస్సార్సీపీ తరుపున హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఉమ్మడి జగన్, ఉమ్మడి అప్పారావు, పైడియ్య, అప్పారావు, శ్రీను, అప్పలరాజు, పోలయ్య, మల్లికార్జున, జగదీష్, ఎర్రయ్య రాజు, తాతారావు, నూకరాజు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ఆహారం భుజించాలి

- భూమిని భవిష్యత్తు తరాలు కొసం కాపాడాలి.
- చిరంజీవి చౌదరి, అటవీశాఖ విశ్రాంత ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్.





**సింహాచలం, పెన్ సత్తా, నవంబర్ 16:**
ఆరోగ్యకరమైన ఆహారం భుజించాలి అని అటవీశాఖ విశ్రాంత ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చిరంజీవి చౌదరి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సింహాచలం దేవస్థానం గోశాలలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సేవా సంఘం నిర్వహించిన ప్రకృతి పంటల మేళా కోసం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమిని భవిష్యత్తు తరాలు కొసం కాపాడటం మన బాధ్యత అన్నారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం, ప్రకృతి ఆధారిత పంటలు పండించే రైతులను ప్రోత్సహించడం మన బాధ్యత అన్నారు. రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు, రసాయన కలుపు తీత ముందులు వినియోగం నివారించడానికి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడం అవసరం అని వివరించారు. ఈ కార్యక్రమంలో భారత కిసాన్ సంఘం జాతీయ కార్యదర్శి జలగం కుమార స్వామి, స్వచ్ఛ భారత్ కార్పోరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం జిల్లా అద్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, ప్రముఖ రైతు పి ఎల్ ఎన్ రాజు ఆర్ వై ఎస్ ఎస్ విశాఖ జిల్లా డిపిఎమ్ మోహన రావు, పారిశ్రామిక వేత్త జగన్మోహనరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సంకల్ప ఆర్ట్ విలేజ్ చలపతి రావు నేతృత్వంలో 50 సంవత్సరాల క్రితం వండిన విధానంలో వంటలు ప్రకృతి ఆధారంగా పండిన పంటలతో వండించారు. ఈ ఆహారాన్ని అందరూ ప్రీతితో ఆరగించారు.

# హెరిటేజ్ డైరీ నూతన పాల సేకరణ కేంద్రం ప్రారంభం



**పరవాడ, పెన్ సత్తా, నవంబర్ 16:**మండలం లోని హస్తినాపురం గ్రామంలో
హెరిటేజ్ డైరీ నూతన పాల సేకరణ కేంద్రం హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన పాడి రైతులందరూకీ హెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు, అదే విధంగా ఆడ పెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ, రైతులకు అందించబడునని తెలిపారు. అంతే కాకుండా సంవత్సరానికి రెండు సార్లు బోనస్ పంపిణీ చేస్తామని తెలిపారు. హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతుకు హెరిటేజ్ డైరీ నుండి 50 వేలు నుంచి 5 లక్షల వరకు రుణాలు ఇవ్వబడును. పాడి రైతు సహజ మరణానికి 50 వేల రూపాయలు ఇవ్వబడును. హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని తెలిపారు. అదే విధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు(200000 )లక్షలు, సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే అనంతరావు, ఎం సోమ నాయుడు, సిహెచ్ ప్రసాదు, కే రాజు మొదలైన రైతులు పాల్గొన్నారు.

## పంబ లో అన్నదానానికి 2టన్నుల బియ్యం వితరణ






**నక్కపల్లి, పెన్ సత్తా, నవంబర్ 16 :**
శబరిమల అయ్యప్ప యాత్ర భక్తులకు కేరళ రాష్ట్రం లో పంబ వద్ద నిర్వహింస్తున్న అన్నదాన కార్యక్రమానికి వీసం నానాజీ పీఠం ద్వారా 2టన్నుల బియ్యం విరాళం గా అందజేశారు. అయ్యప్ప చిన్మద్రా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పంబ వద్ద హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దర్శనార్థం శబరిమల యాత్రకు వెళుతున్న తెలుగు రాష్ట్రాల అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి గ్రామానికి చెందిన వైస్ ఎం పి పి వీసం నానాజీ పీఠం ద్వారా అఖిల భారత అయ్యప్ప చిన్మద్ర సేవా ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు చంటి గురు స్వామి కి బియ్యం అందజేశారు. నక్కపల్లి పరిసర ప్రాంతాల భక్తుల నుండి బియ్యం సేకరించి అన్నసమారాదనకు అందజేస్తున్నట్టు వారు తెలిపారు. వెంకటేశ్వర ఇంజనీరింగ్ వర్క్ నిర్వాహకుల ఆధ్వర్యంలో మరో 500కేజీల బియ్యం చంటి స్వామికి అందజేయసారు. ఈ కార్యక్రమం లో వీసం రామకృష్ణ, నానాజీ, శ్రీను, బంగార్రాజు, నల్లల నరేష్, పి అప్పలరాజు, గురునాధ్ తదితరులు ఉన్నారు.

## గ్యాస్ లీకై తీవ్ర గాయాలయిన మహిళకు ఆర్ధిక సహాయం



**బాపట్ల, పెన్ సత్తా, నవంబర్ 16:**బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన లుక్కా అంకమ్మ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తుంది.ఇంట్లో వంట చేసుకునే క్రమంలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో తీవ్ర గాయాలై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బాధిత మహిళకు కొంత ఆర్ధిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,యజ్ఞ సురేష్,బంద్రెడ్డి గోపి,తదితరులు పాల్గొన్నారుద

## నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలి
- ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు పీజీఆర్ఎస్ అర్జీలపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం
- బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల, పెన్ సత్తా, నవంబర్ 16:**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలపై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వాసుదేవ వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో మరియు మండల తహసీల్దార్ కార్యాలయాలలోనూ తహసీల్దార్ లు, ఎంపీడీఓలు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలియజేశారు.అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునని,అదే విధంగా %వీవవనిశీయిఎ.ఖజూ. స్తశీజ.ఱఅ% వెబ్సైటు నందు వారి యొక్క అర్జీలను నమోదు చేసుకోవచ్చని అన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బీజేపీ కండువా వేసుకున్న దామా





**విశాఖపట్నం, పెన్ సత్తా, నవంబర్ 16:**
వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకుడు దామా సుబ్బారావు వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేసి కొంతకాలం తాత్కాలిక రాజకీయాలకు దూరంగా వున్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్, భారతీయ జనతా పార్టీ కండువా కప్పి దామా సుబ్బారావుని పార్టీ లోకి ఆహ్వానించారు. దామ తో పాటు స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకుడు ఉదయ నాయుడు, దామా సుమన్ చౌదరి, దామా శ్రేయోభిలాషులను భారతీయ జనతా పార్టీ కండువా కప్పి మంత్రి పార్టీ లోకి ఆహ్వానించారు.

## గవర్నర్ కు స్వాగతం పలికిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ







**బాపట్ల, పెన్ సత్తా, నవంబర్ 16:-**బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొనడానికి బాపట్ల మండలం పాండురంగాపురంలో ఉన్న గోల్డెన్ శాండ్స్ ఫైవ్ స్టార్ హెూటల్ కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావన,బాపట్ల ఆర్డీఓ పీ గ్లోరియా, బాపట్ల తహసీల్దార్ ఎస్ కె సలీమా లు పూల మొక్కలు మరియు పుష్ప గుచ్ఛలను అందజేసి సాధారంగా స్వాగతం పలికారు.

# వైసీపీ పై జనసేన చట్టపరమైన చర్యలకు నిర్ణయం



**మంగళగిరి, నవంబర్ 16:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీలో పనిచేసే సురేష్ అనే వ్యక్తి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ వస్తున్న ఆరోపణల పై జనసేన పార్టీ స్పందించింది. సురేష్ అనే వ్యక్తి డిప్యూటీ సీఎం పేషీ లోనే లేరని క్లారిటీ ఇచ్చింది. లేని వ్యక్తిని ఉన్నారంటూ అతను అవినీతికి పాల్పడుతున్నారంటూ వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని జనసేన ఆరోపించింది. తప్పుడు ప్రచారం చేసినందుకు వైసీపీ పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామంటూ జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. పేషీ పై వైసీపీ ఉద్దేశ పూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని జనసేన పార్టీ మండిపడింది. పవన్ కళ్యాణ్ పేషీలో పనిచేస్తున్న సురేష్ అనే వ్యక్తి అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నాడంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ తప్పుడు ఆరోపణలని తోసిపుచ్చింది. తప్పుడు ఆరోపణలు చేసినందుకు వైసీపీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపింది. ఈ మేరకు జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేషీలో సురేష్ అనే వ్యక్తి లేరని, లేని వ్యక్తిని పేషీలో పనిచేస్తూ అవినీతి కార్యకలాపాలకు పాల్పడినట్లుగా, ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి సంబంధం ఉన్నట్టుగా చూపిస్తూ తప్పుడు ఆరోపణలు చేసిన వైసీపీ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు జనసేన ప్రకటనలో తెలిపింది. గతంలో వైసీపీ నాయకులు ఎన్నో తప్పుడు ఆరోపణలు చేశారని, ఇప్పుడు ఏకంగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని జనసేన మండి పడింది. ఈ రకమైన ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించింది. పవన్ కళ్యాణ్ నిబద్ధత, పారదర్శకత పై అనుమానం కలిగించేలా ప్రచారం చేసిన ఈ తప్పుడు వార్తలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన ప్రకటనలో వెల్లడించింది. ఈ నిరాధార ఆరోపణలు చేసిన వారి పై, నిజానిజాలు నిర్ధారించకుండా ప్రచురించిన వారి మీద, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పార్టీ న్యాయ విభాగం సిద్ధమైనట్లు జనసేన వెల్లడించింది. మరో వైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీలో పనిచేసే సురేష్ అనే వ్యక్తి విలువైన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ విజయనగరం జిల్లాకు చెందిన రమణబాబు అనే వ్యక్తి ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారం మీద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించాలని ఆయన ఇటీవల కోరారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన పేషీలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని అన్నారు. పవన్ కళ్యాణ్ ను కలసి, డిప్యూటీ సీఎం పేషీలో ఏం జరుగుతోందో చెప్తానంటూ ఇటీవల వ్యాఖ్యానించారు. రమణబాబు ఆరోపణల నేపథ్యంలో వైసీపీ నేతలు కొంతమంది కూడా దీని పై స్పందించారు. ఈ క్రమంలోనే సురేష్ అనే వ్యక్తి డిప్యూటీ సీఎం పేషీలో లేరంటూ జనసేన పార్టీ క్లారిటీ ఇచ్చింది.

# ధర్మసాగర్ రిజర్వాయర్లో ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెన్ సత్తా, నవంబర్ 16:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ స్థానిక రిజర్వాయర్ లో చేప పిల్లల విడుదల కార్యక్రమానికి మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని విడుదల చేశారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రిజర్వాయర్ లో 12లక్షల 50వేల చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వార్డు మెంబర్ స్థాయి నుండి మంత్రి వరకు ఎదిగిన నాయకుడు మంత్రి వాకిటి శ్రీహరి అని మత్స్యకారుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన మంత్రి అని మత్స్యకారుల సమస్యలు తెలిసినవాడని అన్నారు.ధర్మసాగర్ రిజర్వాయర్ కు నాలుగు వైపుల నాలుగు కాలువలు ఉన్నాయనీ ఆ కాలువల ద్వారా చేపలు బయటకు వెళ్లి మత్స్యకారులు నష్టపోతున్నారనీ అన్నారు. కావున కాలువల వద్ద తూముల వద్ద ఐరన్ ఫెన్సింగ్ జాలి ఏర్పాటు చేయాలనీ చేపల పిల్లల పంపిణి కార్యక్రమాన్ని ఆగస్టు చివరి నాటికి ప్రారంభించే విధంగా మంత్రి గారు దృష్టి పెట్టాలనీ అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాలలో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్రంలో 8మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకువెళ్తున్నాం అని చేపలతో పాటు త్వరలోనే



రొయ్యల పెంపకాన్ని కూడా చేపడతామని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో చేపల పిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువులు రిజర్వాయర్ల తూములు కాలువల వద్ద జాలిలు ఏర్పాటు చేస్తాం అని మత్స్య సహకార సొసైటీ సభ్యులకు ఉచిత ఇన్సూరెన్స్ వర్తింపు చేస్తాము అని మొదటి సారి రాష్ట్రంలో 123కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత చేప పిల్లల పంపిణి ప్రారంభించామని చేపల సైజ్ లో కౌంటింగ్ లో అస్సలు కాంప్రమైజ్ అవ్వొద్దనీ ప్రతి ఏటా 20 శాతం చేపలు ఉత్పత్తి పెంచే విధంగా కృషి చేస్తాను అని చేపల పంపిణీలో అవకతవకలు జరిగిన చేపలు దొంగతనం చేసిన కఠిన చర్యలు తప్పవు అని మత్స్యకారులు మత్స్య సంపదను పెంచి ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ సాయి కుమార్ ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ఫిషరీస్ కార్పొరేషన్ కమిషనర్ నిఖిల జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర ఫిషరీస్ శాఖ అధికారులు, మత్స్య సహకార సంఘాల సభ్యులు, ముదిరాజ్, గంగపుత్ర కులస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఎన్నిక

## గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జి ఎల్ యస్-జె ఏ సి ) నూతనజాక్ ఏర్పాటు



**పెన్ సత్తా, నవంబర్ 16:** కొత్తగూడెం జిల్లా కేంద్రం లో సిఈఆర్ క్లబ్ లో జరిగిన లంబాడి గిరిజన సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను లంబాడి సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అనంతరం జాక్ చైర్మన్ మాట్లాడుతూ జీఓ .3 స్థానంలో కొత్త జిఓ సాధన కోసం,విద్యా ఉద్యోగ రాజకీయ జిల్లా గిరిజన జనాభా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని ,గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలనీ,జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం,సేవాలాల్ మందిర నిర్మాణానికి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,గిరిజన చట్టాలైన పెసా,1/70,2006 అటవీ హక్కు చట్టం పగడ్బందీగా అమలుచేయాలని,భద్రాచలం ఆలయ కమిటీ చైర్మన్, గిరిజనులకు కేటాయించాలని ,పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయం చైర్మన్ స్థానిక గిరిజనులకు కేటాయించాలనీ జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో జడ్ పి టి సి జడ్పీ చైర్మన్ గిరిజన అభ్యర్థితో భర్తీ చేయాలనే ఉద్దేశంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ పని చేస్తుందని పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు న్యాయవాది ఎల్ హెచ్ పి యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్,టి టి యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు డి.సురేష్ నాయక్, భారతీయ గోర్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు, దుర్గా ప్రసాద్, బోడ లాలు నాయక్, భట్టు జుంకీలాల్,జి వి యస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్, ల. వెంకటేశ్వర్లు, లావూరి శ్రీనివాస్ భద్రంగి నాయక్, మోహన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి రాథోడ్, ఎల్ హెచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, న్యాయవాది ఎల్.రమేష్, పూర్ణ చందర్ నాయక్,బి ఎస్ ఎన్ ఎల్ అసోసియేషన్ సక్రు,టిజిటిటీఎఫ్ శంకర్ నాయక్,కిషన్.మాలు,పండిత్ పరిషత్ యూనియన్ రాంసింగ్,టీపీటీఎఫ్ హరిలాల్,

గోర్ సిక్వాడీ శ్రీను,గోర్ సేన నాగేశ్వరరావు,టి తేవా హతీరామ్,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శీను నాయక్ ,శీను నాయక్, సేవలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, ఎల్.వెంకటేష్,బి. నాగరాజు నాయక్, మహిళా నాయకురాలు నందిని బాయి, గోర్ సీక్ వాడి నాయకులు బొజ్జ నాయక్, శ్రీను నాయక్, వీరన్న నాయక్ , సేవ్య నాయక్, రవి భాస్కర్,మోతీలాల్ ,లచ్చు,హరి నాయక్ తదితరు నాయకులు పాల్గొన్నారు

# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, నవంబర్ 16:** జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు %-% భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు %-% భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# వనభోజన కార్యక్రమంలో మధిర నియోజకవర్గ

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వెర్రుల అనిల్.



**చింతకాని పెన్ సత్తా, నవంబర్ 16:** వనభోజన కార్యక్రమంలో కుటుంబ సమేతంగా బంధుమిత్రులు కలిసి పాల్గొన్న మధిర నియోజకవర్గ

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వెర్రుల అనిల్ కుమార్ జగన్నాధపురం - పందిళ్ళపల్లి గంగిరెడ్డి గారి మామిడి తోటలో వన భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులతో, పిల్లల ఆటలతో..అందరితో కలిసి ప్రేమను పంచుకుంటూ. వన భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# హాస్టల్ విద్యార్థులతో వనభోజనాలు కార్యక్రమంలో పాల్గొన్న బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు.



**చింతకాని పెన్ సత్తా, నవంబర్ 16::** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం నాగులవంచలో విద్యార్థులతో కలిసి వన భోజనం ( పిక్నిక్) కార్యక్రమం స్థానిక మామిడి తోటలో వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులకు వనభోజన ( పిక్నిక్) కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర కమిషనర్ మరియు జిల్లా అధికారి శ్రీమతి గుడి కందుల జ్యోతి గారి ఆదేశముల మేరకు విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో పిక్నిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు కబడ్డీ, కోకో రన్నింగ్ లాంగ్ జంప్ వక్తృత్వ పోటీలు పాటల పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ప్రధానం వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు అందించినారు విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని తద్వారా స్నేహభావం సోదర భావం పెంపొందుతున్నాయని పెంపొందుతుందని తెలియజేశారు అదేవిధంగా ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు

ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ట్యూటర్స్ కృష్ణ నాగేశ్వరరావు సిబ్బంది దిలీప్ మహేందర్ కార్తీక్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# మన స్పిన్ ఉచ్చులో మనమే..





**సొంతగడ్డపై ప్రత్యర్థులను స్పిన్‌తో వణికించి, పరుగుల వరదపారించిన టీమ్ఇండియానేనా ఇది? భారత్‌కు ఏమైంది? న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైనా.. అది ఓ పీడకలలా మరిచిపోదామనుకున్నారు అభిమానులంతా! కానీ మళ్లీ ఓ షాక్.**

**కివీస్‌పై స్పిన్‌ను ఎదుర్కోవడంలో తడబాటు తాత్కాలికం కాదని, మన బ్యాటర్లకు అదో బలహీనతగా మారిందని తేటతెల్లమైపోయింది. ఈడెన్ గార్డెన్స్‌లో సఫారీలకు టీమ్ఇండియా తలవంచింది. బ్యాటర్లు స్పిన్‌కు దాసోహమన్న వేళ.. తొలి టెస్టులో 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక చతికిల పడింది. అవమానకర ఓటమిని చవిచూసింది.**

## సఫారీ స్పిన్నర్ల ధాటికి టీమ్ఇండియా విలవిల
## 124 పరుగుల ఛేదనలో చతికిల
## తొలి టెస్టులో అనూహ్య ఓటమి
## 15 ఏళ్ల తర్వాత భారత్‌లో దక్షిణాఫ్రికాకు విజయం

సొంతగడ్డపై నాణ్యమైన స్పిన్‌ను ఎదుర్కోవడంలో టీమ్ఇండియా మరోసారి ఘోరంగా విఫలమైంది. మూడు రోజుల్లోనే ముగిసిన మొదటి టెస్టులో 30 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో పరాజయంపాలైంది. ఆదివారం 124 పరుగుల ఛేదనలో భారత్ తేలిపోయింది. స్పిన్నర్లు హార్మర్ (4/21), కేశవ్ మహరాజ్ (2/37), మార్‌క్రమ్ (1/5) ధాటికి 35 ఓవర్లలో 93 పరుగులకే ఆలౌటైంది. యాన్సెన్ రెండు వికెట్లు పడగొట్టాడు. మెడ గాయం కారణంగా కెప్టెన్ గిల్ బ్యాటింగ్‌కు దిగలేదు. వాషింగ్టన్ సుందర్ (31) టాప్ స్కోరర్. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 93/7తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా.. 153 పరుగులకు ఆలౌటైంది. బవుమా (55 నాటౌట్) విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 159 పరుగులు చేయగా.. భారత్ 189 పరుగులకు ఆలౌటైంది. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత దక్షిణాఫ్రికా.. భారత్‌లో టెస్టు విజయాన్నందుకుంది. రెండో టెస్టు శనివారం గువాహటిలో ఆరంభమవుతుంది.

ఏదో అనుకుంటే...: ఈడెన్‌లో పిచ్ మన స్పిన్నర్లు జడేజా, అక్షర్, కుల్‌దీప్‌లకు సహకరిస్తుందనుకుంటే.. దక్షిణాఫ్రికా స్పిన్నర్ హార్మర్ హీరోగా నిలిచాడు. అతడు పడగొట్టిన 8 వికెట్లే మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించాయి. అతడే 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'. సొంతగడ్డపై గత ఆరు టెస్టుల్లో భారత్‌కు ఇది నాలుగో పరాభవం. గత ఏడాది కివీస్ చేతిలో 0–3తో ఓడిన సంగతి తెలిసిందే. తాజా ఓటమితో టర్నింగ్ పిచ్‌లపై ఆడడంలో మన బ్యాటర్ల సమర్థతపై మరోసారి చర్చ మొదలైంది. భారత బ్యాటర్ల ప్రదర్శన అభిమానులకు పెద్ద షాకే. ఒక్క బ్యాటర్ కూడా సాధికారికంగా ఆడలేకపోయాడు. అదే సమయంలో ఆందోళన కలిగించే మరో విషయమేంటంటే.. ఈ నాలుగు ఓటముల్లోనూ ప్రత్యర్థి స్పిన్నర్లు భారత స్పిన్నర్ల కన్నా మెరుగైన ప్రదర్శన చేశారు. ఈ ఓటమితో ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ పిచ్‌తో సమస్యేమీ లేదని కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. "పిచ్ దారుణంగా ఏమీ లేదు. అది ఛేదించదగ్గ లక్ష్యమే" అని అన్నాడు. బ్యాటర్ల టెక్నిక్‌కు పరీక్ష ఎదురైందని, స్పిన్‌కు బాగా సహకరించే పిచ్‌పై స్పిన్నర్లను ఎదుర్కొవడంలో మన బ్యాటర్లు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాల్సివుందని చెప్పాడు.

తడబడ్డారిలా..: లక్ష్యం చిన్నదే అయినా.. బంతి గిర్రున తిరుగుతున్న పిచ్‌పై ఛేదన తేలికని కూడా ఎవరూ అనుకోలేదు. కానీ టీమ్ఇండియా తడబాటు, పరాభవం మాత్రం ఊహించనిదే. అయితే స్పిన్నర్లు భారత్ వెన్నువిరిచినా.. మొదట్లో దెబ్బతీసింది మాత్రం పేసర్ యాన్సనే. మూడు ఓవర్లయినా కాకముందే అతడు ఓపెనర్లిద్దరినీ వెనక్కి పంపాడు. ఇన్నింగ్స్ నాలుగో బంతికే జైస్వాల్‌ను ఔట్ చేసిన అతడు. మూడో ఓవర్లో రాహుల్‌ను పెవిలియన్ బాట పట్టించాడు. షార్ట్ బంతిని ఆడిన జైస్వాల్, వికెట్‌కీపర్ వెరీన్‌కు చిక్కాడు. రాహుల్ కూడా వెరీన్‌కే క్యాచ్ ఇచ్చాడు. ఒక్క పరుగుకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌కు ఆ తర్వాత కోలుకోవడం కష్టమైంది. స్పిన్నర్ల జోరు మొదలు కావడంతో క్రీజులో నిలవడానికి అవస్థ పడింది. ఒక్క సుందర్ మాత్రమే కాస్త ప్రతిఘటించగలిగాడు. హార్మర్ తన స్పిన్ మాయాజాలంతో భారత్ పతనాన్ని శాసించాడు. హార్మర్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడే ప్రయత్నం చేసిన జురెల్ (13).. బౌండరీ వద్ద బోష్‌కు చిక్కాడు. హార్మర్ బౌలింగ్‌లోనే పంత్ (2) ఓ పేలవ షాట్‌తో రిటర్న్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరడంతో భారత్ 38/4తో చిక్కుల్లో పడింది. ఆ దశలో జడేజా (18)తో కలిసి సుందర్ భారత్‌కు ఆశలు కల్పించాడు. 64/4తో భారత్ కాస్త కోలుకున్నట్లనిపించింది. కానీ జడేజాను వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడం ద్వారా టీమ్ఇండియాను హార్మన్ మళ్లీ దెబ్బతీశాడు. అంతే.. ఆ తర్వాత భారత్ నుంచి ఎలాంటి ప్రతిఘటనా లేదు. పతనం వేగంగా సాగింది. వికెట్లు టపటపా నేలకూలాయి. అక్షర్ (26) కాస్త ధాటిగా ఆడినా.. అతడి ప్రయత్నం ఏమాత్రం సరిపోలేదు. కాస్త పోరాడిన సుందర్.. పార్ట్‌టైమ్ ఆఫ్‌స్పిన్నర్ మార్‌క్రమ్‌కు దొరికిపోయాడు. మార్‌క్రమ్ బంతిని డిఫెండ్ చేయబోయిన సుందర్.. ఎడ్జ్‌తో తేలికైన క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత కుల్‌దీప్ (1)ను హార్మర్ వికెట్ల ముందు దొరకబుచ్చుకోగా.. మహరాజ్ బౌలింగ్‌లో అక్షర్ ఔటయ్యాడు. సిరాజ్ (0) కూడా మహరాజ్ బౌలింగ్‌లోనే నిష్క్రమించాడు. అతడు తొమ్మిదో వికెట్‌గా వెనుదిరిగాడు. గిల్ గాయం కారణంగా బ్యాటింగ్‌కు రాకపోవడంతో అక్కడే టీమ్ఇండియా ఇన్నింగ్స్ ముగిసింది.


బవుమా.. అమూల్యమైన 55: అస్థిర బౌన్స్ ఉన్న పిచ్‌పై కెప్టెన్ బవుమా నిలబడి అమూల్యమైన 55 పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా (ఓవర్‌నైట్ 93/7).. అనుకున్న దానికన్నా మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించింది. బవుమా 29తో, బోష్ 1తో ఆదివారం ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించారు. బోష్ (25బీ 37 బంతుల్లో 2ఐ4, 1ఐ6) బ్యాట్ ఝుళిపించడంతో సఫారీ జట్టుకు విలువైన పరుగులు వచ్చాయి. చివరికి బోష్‌ను బుమ్రా బౌల్డ్ చేయడంతో 44 పరుగుల ఎనిమిదో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. బవుమా.. ఆ తర్వాత హార్మర్‌తో తొమ్మిదో వికెట్‌కు 18 పరుగులు జోడించాడు. బుమ్రా బౌలింగ్‌లో ఫోర్‌తో అతడు అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. హార్మర్, మహరాజ్‌ను సిరాజ్ ఒకే ఓవర్లో ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరపడింది.

# 157 లో తమన్నాకు ఛాన్స్ లేదా?




శ్రీలీల ఫ్యాషన్ అనేది స్టైల్‌కి కొత్త నిర్వచనం

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో %-%మన శంకర వరప్రసాద్ గారు%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. చిత్రీకరణ ఇప్పటికే ముగింపు దశలో ఉంది. లిరికల్ సాంగ్స్ ఒక్కొక్కటిగా రిలీజ్ అవుతున్నాయి. మీసాలా పిల్ల సాంగ్ కి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. చిరు-నయన్ రొమాన్స్ ఆకట్టుకుంటుంది. ఇదంతా సరే? సినిమాలో అసలైన మాస్ మసాలా సాంగ్ పరిస్థితి ఏంటి? అంటే ప్రస్తుతం డిస్కషన్ అంతా ఆ పాట గు రించి జరుగుతోంది. చిరు సరసన ఐటం పాటలో నర్తించే భామ ఎవరు? అన్నది చర్చనీయాంశంగా మారింది.ఈ నేపథ్యంలో పాట కోసం మిల్కీబ్యూటీ తమన్నాను రంగంలోకి దించుతున్నట్లు వార్తలొస్తున్నాయి. అనీల్ రావిపూడి ఆమెతో సంప్రదింపులు జరుపుతున్నారని, ఆమె ఎంట్రీ దాదాపు ఖాయమైందనే ప్రచారం బలంగానే జరుగుతోంది. సీనియర్ హీరోలకు పర్పెక్ట్ జోడీగా సెట్ అవ్వడంతో పాటు బోల్డ్ అప్పిరియన్స్ ఇవ్వడంలోనూ తమ్మన్నా అయితే బ్యాలెన్స్ చేస్తుందని అన్న కోణంలో ఆమెనే తీసుకుంటున్నట్లు వినిపిస్తోంది. తాజా సమాచారం ఏంటంటే? తమన్నా కంటే కొత్త భామతోనే ముందుకెళ్లాలని అనీల్ భావిస్తున్నట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది.తమన్నా ఇప్పటికే చాలా సినిమాల్లో ఐటం పాటల్లో నటించడంతో కొత్తదనం ఉండదని భావించి ఆ నటికి బధులుగా మరో సీనియర్ లేదా? కొత్త భామను తీసుకుంటే బాగుంటుందని అనీల్ అసిస్టెంట్ సలహా ఇవ్వడంతో? ప్లాన్ మారు స్తున్నట్లు తెలిసింది. ఈ విషయం చిరంజీవి దృష్టికి కూడా తీసుకెళ్లారుట. ఆయన కూడా ఆ విషయంలో తాను ఇన్వాల్వ్ కానని..తమ ఇష్టం మేరకే ఎంపిక చేయండని సూచించారుట. దీంతో ఐటం భామ ఎంపిక పూర్తిగా అనీల్ హాండ్స్ లోనే ఉందని తెలుస్తోంది. చిరంజీవి సినిమా అంటే ఐటం పాటలో ఓ వైబ్ ఉంటుంది.తనదైన మార్క్ సిగ్నేచర్ స్టెప్స్ ఉంటాయి. ఆయన గ్రేస్ ను అందుకుని ఏ నటి



అయినా డాన్స్ చేయాల్సి ఉంటుం ది. ఈ నేపథ్యంలో ఐటం పాటలో ఎంపికయ్యే ఏ నటి అయినా మంచి డాన్సర్ కూడా అయి ఉండాలి. అలాంటి పెర్ఫార్మన్ ని వెతికి పట్టుకోవడం అంత సులభం కాదు. అందంతో పాటు మంచి డాన్సర్ అయి ఉండాలి. ఐటం పాటలో ఒకే ఎనర్జీతో పని చేయగలగాలి. మరి ఆ ఛాన్స్ ఏ నటికి దక్కుతుందో చూడాలి.

# కిల్లింగ్ లుక్స్ తో పాయల్ హొయలు!



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన ఈమె డిసెంబర్ 5 1992న ఢిల్లీలో జన్మించింది.ఎక్కువగా తెలుగు పంజాబీ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న పాయల్ రాజ్ పుత్ తొలిసారి టీవీ రంగంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అలా 2010లో సప్నోన్ సే భరే నైనా అనే సీరియల్ ద్వారా తన నటన జీవితాన్ని ప్రారంభించిన ఈమె.. ఆ తర్వాత ఆఖిర్ బహు భీ తో భేటీ హై, మహా కుంభ్: ఏక్ రహస్య, ఏక్ కహానీ వంటి షోలలో కూడా కనిపించి సందడి చేసింది.

తొలిసారి 2017లో చన్నా మెరేయా పంజాబీ చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈమె.. ఉత్తమ తొలి నటిగా ఫిలింఫేర్ పంజాబీ అవార్డును దక్కించుకుంది. ఆ తర్వాత 2018లో వీరే కి వెడ్డింగ్ తో హిందీ రంగ ప్రవేశం చేసింది. తర్వాత 2018లో ఆర్ఎక్స్ 100 అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఉత్తమ నటన కనబరిచి ఉత్తమ మహిళ డెబ్యూ విభాగంలో సైమా అవార్డును దక్కించుకుంది.

ఈ చిత్రాల తర్వాత తెలుగులో ఎన్టీఆర్ కథానాయకుడు ఆర్డీఎక్స్ లవ్ , సీత, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, గిన్నా, మాయా పేటిక వంటి చిత్రాలలో నటించిన ఈమె.. 2023లో వచ్చిన మంగళవారం సినిమాతో మరో సంచలనం సృష్టించింది. ఇందులో తొలిసారి డెవిల్ పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకుంది. అటు విలన్ గానే కాకుండా ఇటు హారర్ బ్యాక్ డ్రాప్ లో కూడా సినిమాలు చేసి అందరిని అలరించింది.అలా సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇటు బుల్లితెరపై పలు సీరియల్స్ లో వెబ్ సిరీస్ లలో నటించి మెప్పించింది. ఇక అంతేకాదు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా ఇన్స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలను పంచుకుంది పాయల్ రాజ్ పుత్.. ఇందులో గోల్డెన్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె కిల్లింగ్ లుక్స్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. తాజాగా పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

పాయల్ సినిమాల విషయానికి వస్తే.. వెంకటలక్ష్మి అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా మొత్తం ఆరు భాషల్లో విడుదల కాబోతున్నట్లు సమాచారం.. ప్రముఖ దర్శకుడు ముని దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఈ ఏడాది ఆరంభంలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. కానీ ఇప్పటివరకు సరైన అప్డేట్ లేదనే చెప్పాలి.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com